నేటి దినపత్రిక

# సూర్య

శనివారం
18 నవంబరు
2023
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల





## నాగారాధనతో దోషాలు మాయం

నాగులచవితి సందర్భంగా ఒంగోలు రంగారాయుడు చెరువు నాగేంద్ర స్వామి పుట్ట వద్ద రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా పద్మావతి దంపతులు, టీటీడీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అధికారం చేజిక్కించుకుని రాక్షస ఆనందం

### అన్నదాతల అభ్యున్నతి మరచిన ప్రభుత్వం - నాటి అభివృద్ధి నేటి అక్కరకు వస్తున్న ఫలాలు

### ప్రభుత్వమే మద్యం విక్రయించే రాష్ట్రం మనదే - సీఎం ఖజానా నింపుకోవడానికే అక్రమ వ్యాపారాలు

### 'మన పల్లెకు మన ఏలూరి'లో ఎమ్మెల్యే ఏలూరి - చింతపల్లిపాడు నాయుడమ్మ చెరువు, పంట పరిశీలన

యద్దనపూడి, మేజర్‌న్యూస్: అన్నదాతల అభ్యున్నతిని విస్మరించి నడ్డి విరిచిన వైసీపీ ప్రభుత్వానికి కాలం చెల్లిందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. అమలు కాని హామీలతో మాయమాటలతో పెద్దలు, విజ్ఞాన వంతులు, యువకులను మోసం చేశారని అందరి ఆగ్రహానికి జగన్ గురికాక తప్పదని హెచ్చరించారు. శుక్రవారం యద్దనపూడి మండలం చింతపల్లిపాడులో 'మన పల్లెకు మన ఏలూరి' నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పేదల ఓట్లతో అధికారంలోకి వచ్చిన వ్యక్తి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. ప్రశ్నించే గొంతుకులను అణగతొక్కుతూ రాక్షస ఆనందం పొందుతున్నాడన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నతిని తన అక్రమ కేసులకు తాకట్టు పెట్టాడన్నారు. పోలీసు వ్యవస్థ అడ్డం పెట్టుకొని ప్రజలపై పెత్తనం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ఆగ్రహంలో జగన్





కొట్టుకుపోవడం ఖాయమన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమని, బాబు ఆంధ్రప్రదేశ్ ఆశా కిరణం అన్నారు. చంద్రబాబు వేసిన నాటి ఫలాలు నేడు అక్కరకు వస్తున్నా యన్నారు. ఈ రాష్ట్రానికి జగన్ తీవ్రమైన అన్యాయం చేశాడని మీ గుండెల మీద చేయి వేసి ఆలోచించండని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత మొదటి సంతకం మద్యపాన నిషేధం అమలు చేస్తానని మందు వ్యాపారంలోకి ప్రభుత్వాన్ని దించాడన్నారు. మన దేశంలో ప్రభుత్వం ద్వారా మద్యం విక్రయించేది ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు.

నాడు 23 లక్షల మంది రైతులకి, 27వేల కోట్లతో రైతు రుణమాఫీ చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. నాయుడమ్మ చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్

మిగతా 3లో



నిర్మాణాలు తొలగిస్తున్న దృశ్యం

# న్యాయం గెలిచింది..

### 45 ఏళ్ల సమస్య 20 ఏళ్లుగా పోరాటం

### నాడు తల్లిదండ్రులు పోరాడినా స్పందించని అధికారులు

### నేడు తల్లిదండ్రుల ఆశయాన్ని కాపాడిన కుమారుడు

### కోర్టు ఆదేశాలలో నిర్మాణాల తొలగింపు

### హర్షం వ్యక్తం చేస్తున్న ముంగమూరు ప్రజలు

సూర్యప్రతినిధి, ఒంగోలు

అధికారుల చుట్టూ తిరిగారు.. గ్రామపెద్దలను ఆశ్రయించారు.. భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేశారని మొరపెట్టుకున్నారు.. ఎక్కని కార్యాలయాల గడపలేదు.. కలవని నాయకుడు లేదు.. కానీ అందరి నుంచి నిరాశే మిగిల్చింది.. కానీ ధర్మ బద్దంగా ఉండాలి.. 45 సంవత్సరాల సమస్యపై న్యాయమే గెలవాలని పోరాటం చేసిన వ్యక్తికి రెండు దశాబ్దాల తరువాత న్యాయం గెలిచిన సంఘటన సంతనూతలపాడు మండలంలోని ముంగమూరు గ్రామంలో చోటు చేసుకుంది.

ప్రకాశం జిల్లాలోని సంతనూతలపాడు మండలం ముంగమూరు గ్రామంలో 45 ఏళ్ల క్రితం కొందరు ప్రభుత్వ స్థలం ఆక్రమించి పట్టా భూమిలోకి రాకపోకలను



పోరాడిన పోతురాజు

ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటూ కాలక్రమేణ నిర్మాణాలు చేశారు. అయితే ఆ నిర్మాణాలను తొలగించాలని రాకపోకలకు అవకాశం కల్పించాలని కామని సుబ్బమ్మ, సుబ్బయ్య అనే వృద్ధ దంపతులు 2004 వరకు పోరాటం చేశారు. ఈ క్రమంలో ఎందరో గ్రామం పెద్దలను, అధికారులను కలసి వారి బాధను విన్నవించుకున్నా ఎవరూ

మిగతా 3లో




## అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించుదాం

### చంద్రన్న పాలనలోనే ప్రజలంతా సుభిక్షం

### బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీలో గొట్టిపాటి

# 'వికసిత్ భారత్ సంకల్పయాత్ర' విజయవంతం చేయాలి

### 26 నుంచి జనవరి 26 వరకు యాత్ర నిర్వహణ

### జిల్లా అధికారుల సన్నాహక సమావేశంలో కేంద్ర సెన్సస్ ఆపరేషన్ డైరెక్టర్ రామచంద్రుడు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 26వ తేదీ నుంచి వచ్చే ఏడాది జనవరి 26 వరకు జిల్లాలో 'వికసిత్ భారత్ సంకల్పయాత్ర' కార్యక్రమాన్ని అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వంచే జిల్లా ప్రభారి (ఇంఛార్జి) అధికారిగా నియమించబడిన కేంద్ర సెన్సస్ ఆపరేషన్ డైరెక్టర్ ఎం.రామచంద్రుడు జిల్లా అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్‌తో కలిసి ఈ కార్యక్రమంపై జిల్లా అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. తొలుత ఈ సంకల్ప




యాత్రకు నోడల్ అధికారిగా ఉన్న జడ్.పి. సి.ఈ.ఓ., జాలిరెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. అనంతరం జిల్లా ప్రభారి ఎం. రామచంద్రుడు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 17 రకాల సంక్షేమ పథకాలను సంబంధిత ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు విస్తృతంగా నిర్ణయించిందన్నారు. దీనికోసం ప్రతి రాష్ట్రానికి అవగాహన కల్పించాలని నోడల్ అధికారులను నియమించిందన్నారు. ఈ క్రమంలో రెండు జిల్లాలు లేదా మూడు జిల్లాలకు ఒక ప్రభారి అధికారిగా

మిగతా 3లో

## గ్రంథాలయ వారోత్సవాల ర్యాలీ



కొల్లూరు, మేజర్‌న్యూస్: 56వ, జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కొల్లూరు గ్రామ వీధులలో కొల్లూరు గ్రంథాలయాధికారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడమైనది.ఈ ర్యాలీకి ముఖ్య అతిధులుగా కొల్లూరు గ్రామ పంచాయితీ కార్యదర్శి బి.మల్లిఖార్జున హజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.కొల్లూరు గ్రామపంచాయతీ కార్యదర్శి బి.మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయాలను సందర్శించి తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ పోటీలకు బాలుర ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు రాంబాబు,బాలికల ఉన్నత పాఠశాల ల్యాబ్ అసిస్టెంట్ ఆర్ . శ్రీనివాసాచార్యులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బి.ఎఫ్.ఎస్ ఉపాధ్యాయులు సిహెచ్ .సుధాకర్ న్యాయ నిర్ణేతలుగా ఉన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు గ్రంథ పాఠకులు మరియు కొల్లూరు శాఖా గ్రంథాలయాధికారి వై. రాంబాబు పాల్గొన్నారు.

## అభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అభివృద్ధి ,సంక్షేమం తెలుగు దేశం ,జనసేన పార్టీలతోనే సాధ్యమని టీడీపీ ,జనసేన పార్టీ నాయకులు పేర్కొన్నారు. కర్లపాలెం పంచాయతీలో 133 వ వార్డులో ఇంటింటికీ తెలుగుదేశం మీ మాట - మా బాట ,భవిషత్ కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ,జనసేన పార్టీల నాయకులు కలసి వెళ్లి ఉమ్మడి విధి విధానాలను వివరిస్తూ ఎన్నికల్లో ఆశీర్వదించమని కోరారు.భవిషత్ కు గ్యారెంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొద్దుకురి విజయ ,సావిత్రి ,జాన్సీ ,చిలకల సురేంద్ర ,బుర్ల శ్రీను పాల్గొన్నారు.

## బాలికలకు ఖోఖో ,వేషధారణ పోటీలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం శాఖ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగవ రోజు బాలికలకు వేషధారణలు ,కోకో పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పి ఈ టి సుబ్బారెడ్డి , ఉపాధ్యాయులు ఇందుమతి గ్రంథాలయ అధికారిని టీవీ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామం జాతీయ రహదారి పక్కన వేంచేసియున్న శ్రీ నాగేంద్ర స్వామీ దేవాలయం వద్ద నాగుల చవతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భం గా గ్రామ ప్రజలుతో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు , గ్రామ సర్పంచ్ మాడా సుబ్రహ్మణ్యం కలసి వెళ్లి పూజలు చేశారు . బాపట్ల నియోజకవర్గంలోని ప్రజ లు పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతో షాలతో ఉండాలని సుబ్రమణ్యం కోరుకొన్నట్లు తెలిపారు.

# వైసీపీ పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలు చిన్నాభిన్నమయ్యాయి

**మాజీ మంత్రి నక్కా ఆనందబాబు**



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వైసీపీ పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలు చిన్నాభిన్నమయ్యాయని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు.శుక్రవారం వేమూరులోని చిన్నబ్బాయి కళ్యాణ మండపం లో టిడిపి-జనసేన వేమూరు నియోజకవర్గ విస్తృత స్థాయి సంయుక్త సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ భవిష్యత్ కార్యక్రమాల నిర్వహణ గురించి చర్చించారు. భవిష్య త్తుకు గ్యారెంటీ,ఓటర్ లిస్టు పరిశీలనపై సమావేశం లో చర్చ- క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలే అజెండాగా సమన్వయ సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి ఆనందబాబు మాట్లాడుతూ నేటి నుంచి భవిష్యత్తు గ్యారెంటీ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని తెలుగు దేశం-జనసేన పార్టీల నాయకులు సమన్వయంతో నిర్వహించి బూత్ ల వారీగా ఓటర్ల జాబితా వెరిఫికేషన్ విధిగా చేయాలన్నారు.నియోజకర్గంలోని ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించటంవంటి ప్రతి అంశంలోనూ,రెండు పార్టీలు కలిసే ముందుకు సాగాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నల గడ్డ విజయబాబు,రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, మండల పార్టీల అధ్యక్షులు వాకా శేషు బాబు, మైనేని మురళీకృష్ణ,దండే వెంకట సుబ్బారావు,ఎల్లారెడ్డి, తమ్మా రెడ్డి శివారెడ్డి, బ్రహ్మానందం,జనసేన నాయకులు ఊసా రాజేష్, బొందల పాటి చలమయ్య, మూల్పూరు రమేష్, అమ్మిశెట్టి శ్రీరామమూర్తి,వోగోలు రమేష్ బాబు,విష్ణుమొలకల శ్రీనివాసరావు, బొందలపాటివిజయలక్ష్మి,కరిచర్ల పద్మావతి,యర్రంశెట్టి రవీంద్ర,మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్, యలవర్తి కోటేశ్వరరావు,యర్రంశెట్టి కర్ణ శ్రీని వాసరావు,బట్టు మల్లికార్జున రావు, యడ్లజయశీలరావు,కనపర్తి సుందర రావు, నియోజకవర్గ పరిధిలోని ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులుపాల్గొన్నారు.

# 'దేశవ్యాప్త శాస్త్ర ప్రచార ఉద్యమాన్ని జయప్రదం చేద్దాం'



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: జన విజ్ఞాన వేదిక సాంస్కృతి విభాగం ఆద్వర్యంలో 19, 20 తేదీలలో వెదుళ్ళపల్లి లో సమీక్ష సమావేశాలు భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వారోత్సవాలు ఈనెల 16వ తేదీ నుండి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. శుక్రవారం వెదుళ్ళపల్లి చైతన్య భవనంలో జరిగిన సన్నాహ సమావేశానికి ఆయన అధ్యక్ష వహించి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం -ఎన్నికలు- ఓటరు చైతన్యం రానున్న 2024 ఎన్నికలలో వివిధ ప్రాంతాలలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని, చెకుముకి సైన్స్ సంబరాలు, మండల స్థాయిలో జరిగే పోటీలను జయప్రదం చేయాలని, ఊరూరా జన విజ్ఞానం ప్రజలకు తీసుకెళ్లేందుకు తదితర కార్యక్రమాలను నిర్వహించేందుకు ఈనెల 19 20 తేదీలలో వెదుళ్ళపల్లి గ్రామం చైతన్య భవన్ బాపట్ల జిల్లాలో రెండు రోజులపాటు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని కోట వెల్లడించారు. జనవిజ్ఞాన వేదిక, ఘంటసాల చైతన్య వేదిక అభ్యుదయ భావాల వేదిక సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని వెంకటేశ్వర రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సన్నాహ సమావేశంలో అమలాపురం. వెంకటేశ్వర్లు, పిట్టు నాగిరెడ్డి, షేక్. సుభాని , ఆసోది సుబ్బారెడ్డి, చిన్నపరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,డుమ్మా శ్రీను, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ ఆమోద దినోత్సవ బహిరంగ సభ గోడపత్రిక విడుదల



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం పెదనందిపాడు ఫ్లైఓవర్ ప్రాంతం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర అంటరానితన నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో హలో దళిత - చలో కర్లపాలెం, భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం బహిరంగ సభ 26.11.2023 న బాపట్ల జిల్లా కర్లపాలెం దాస్ నగర్ నుండి ర్యాలీగా బయలుదేరి ఐలాండ్ సెంటర్ నందు నిర్వహించునున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏ ఎన్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చార్వాకు మాట్లాడుతూ భారత రాజ్యాంగం 1949లో ఆమోదించబడింది. కానీ మనం ఎన్నుకున్న పాలకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని పేద ప్రజల మీద వివిధ రకాలైన దాడులు హత్యలు అత్యాచా రాలు చేస్తున్నారు. ఈ రాజ్యాంగం సభ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ క్రైస్తవర్గాలకు ఒక గొప్ప సందేశాన్ని ఇవ్వను న్నట్టు ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని అంట రానిత నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చారువాక పిలుపునిచ్చారు. బాపట్ల లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బహిరంగ సభ గోడపత్రి కలను ఆవిష్కరించారు. దళిత మహిళ నాయకురాలు పల్లం సరోజినీ, మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజన్ బాబు, అంటరానిత నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గోరుముచ్చు వందనం తదితరులు పాల్గొన్నారు.

# చలో విజయవాడ పిలుపునిచ్చిన బి కే ఎం యు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సిపిఐ పార్టీ 30 గంటల నిరసన దీక్షకు బి కే ఎం యు సంపూర్ణ మద్దతు తెలుపుతూ బాపట్ల పట్టణం ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం(బి కె ఎం యు) జిల్లా కార్యాలయం నందు నిర్వహించిన పత్రిక సమావేశంలో జెల్డి భాగ్య శ్రీధర్ మాట్లాడుతూ కృష్ణా జలాల పునర్ పంపిణీ పై గజట్ నోటిఫికేషన్ రద్దు కోరుతూ కరువు నివారణ సహాయక చర్యలు,ఆంధ్రప్రదేశ్ భవిత కోసం నవంబర్ 20, 21వ తేదీల్లో విజయవాడలో 30 గంటల నిరసన దీక్ష భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తలపెట్టడం జరిగింది. సిపిఐ పార్టీ తలపెట్టిన నిరసన దీక్షకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా సమితి మద్దతు తెలుపుతూ బాపట్ల జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులందరూ నిరసన దీక్షలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కనుక సిపిఐ పార్టీ తలపెట్టిన 30 గం టల దీక్షకు బాపట్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ కూలీ లు నిరసన దీక్షలో పాల్గొని దీక్షను జయప్రదం చేయాలి. అని 20,21 తేదీల్లో విజయవాడ తరలి రావాలని వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలకు శ్రీధర్ కోరారు. ఈ సందర్భంగా చలో విజయవాడ గోడపత్రికను విడుదల చేశారు జెల్డి భాగ్య శ్రీధర్. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సీనియర్ నాయకులు మామిడి బత్తుల అశోక్, పి. ఫణి, పి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: నాగుల చవితి పర్వదినాలను పురస్కరించుకొని మండల పరిధిలోని గ్రామాలలో నాగుల చవితి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగాయి.ఉదయాన్నే మహిళలు, భక్తులు అభ్యంగన స్నానాలు ఆచరించి ఆయా గ్రామాలలో కొలువై ఉన్న నాగేంద్ర స్వామి పుట్టల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగేం ద్రుని పుట్టలలో పుటాకళ్ళు, చలిమిడి, వడపప్పు, అరటిపం డ్లు,కోడిగృడ్లు సమర్పించి భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. భట్టిప్రోలు, ఐలవరం, పల్లి కోన,కోనేటిపురం ఆళ్లమూడి,వెల్లటూరు, పెదపులి వర్రు, లంక గ్రామాలలోనున్న నాగేంద్రుని పుట్టల వద్ద కోలాహాలంగా పూజలు జరిగాయి. అనంతరం సమీపంలో ఉన్న శివాలయాలకు వెళ్లిన భక్తులు పూజలు నిర్వహించి స్వామివారికి హార తులి చ్చారు.స్థానిక పెదవిఠలేశ్వర స్వామి వారి దేవాల యం,కోనేటి పురం లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయంలో భక్తులు,మహిళలతో రద్ది ఏర్పడింది.

**పేరలిలో....**



కర్లపాలెం,మేజర్‌న్యూస్.కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా గ్రామంలో నాగుల చవితి సందర్భంగా పుట్టలో పాలు పోసి మహిళలు పూజలు చేశారు. పేరలి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో భక్తులకు ఆవుపాలు పంపిణీ చేశా రు.ఈ కార్యక్రమాన్ని కాటూరి ప్రసాద్ ,బోలగాని వెంకటేశ్వర్లు ,కర్రీ ముక్కంటి ,మద్దిబోయిన శివరావు పర్యవేక్షించారు.

## పేదలకు పూర్తి స్థాయిలో సంక్షేమ ఫలాలు అందాయి



నగరం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని ప్రతి పేదవారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాలనలో సంక్షేమ ఫలాలు పూర్తి స్థాయిలో అందాయని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య అన్నారు. శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా గత నాలుగున్నర సంవత్సరాల పాలనలో జగన్ ఇచ్చిన హామీల్లో 98 శాతం పూర్తి చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహనరెడ్డి అందజేసిన సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తిరిగి పట్టం కట్టాలని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. సమావేశంలో మాజీ ఎంపీపీ చందోలు దేవదాసు, మండల తహశీల్దారు ఎం. ప్రమీల, ఎంపీడీఓ ఎంకె చక్రపాణిప్రసాద్, ఎంఇఓ కొల సాని హరిబాబు, మండల పరిధిలోని ఎంపీటీసీ సభ్యు లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

# అధికారం చేజిక్కించుకుని రాక్షస ఆనందం




**మొదటి పేజీ తరువాయి** ఏర్పాటు చేస్తా అన్నారు. మూడు రోజులు పాటు వరద వచ్చినా నీరు స్టోరేజ్ అయ్యేవిధంగా నిపుణులతో మాట్లాడి నూతన నిర్మాణాన్ని సాగిస్తాం అన్నారు. రైతుల కోసం పనిచేస్తాం.... రైతు బాగుంటేనే దేశం బాగుంటుందన్నారు.

రైతుల గురించి ఆలోచించే సమయం, తీరిక ఈ ముఖ్యమంత్రికి లేదని ఎందుకంటే ఇసుక, మట్టి, మద్యం, తదితర వాటిపై వచ్చే డబ్బులు లెక్క పెట్టడానికే సమయం సరిపోదని ఎద్దేవా చేశారు. చింతపల్లి పాడు సమగ్రాభివృద్దే నాలక్ష్యం అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని రానున్న రోజుల్లో గ్రామంలో మంచినీటి సమస్యతో పాటు రైతులకు లింకు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. నాయుడమ్మ చెరువు ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకునేందుకు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసి వ్యవసాయానికి తోడ్పాటునందిస్తానన్నారు.

గ్రామంలో ఎమ్మెల్యే ఏలూరికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ప్రజలు అడుగడుగునా స్వాగతం పలుకుతూ వెంట నడిచారు. తొలిత గ్రామంలో నీరు చెట్టు ద్వారా అభివృద్ధి చేసిన నాయుడమ్మ చెరువును పరిశీలించారు. అనంతరం మిర్చి జ్యూట్ బార్లీ పంటలను పరిశీలించి రైతాంగానికి పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రంగయ్య, పద వీరయ్య, నారాయణస్వామి, అంకమ్మ చౌదరి, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, సుధాకర్, పవన్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకళాభారతి వార్షికోత్సవం



## ఆలోచింప చేసిన గో వృషభ విలాసం కవి సమ్మేళనం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఒంగోలులోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విశ్వ కళా భారతి వార్షికోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. దగ్గుపాటి శివ, అనూష దంపతులు జ్యోతి ప్రజ్వలనబ్ చేశారు. ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు విశ్వ కళా భారతి అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమామహేశ్వర శర్మ చేస్తున్న సాహిత్య కృషిని అభినందించారు. ప్రాచీన సాహిత్యం లలిత కళలు పది కాలాల పాటు చక్కగా వర్ధిల్లాలంటే అది అంకిత భావం కలిగిన నాదెండ్ల జ్వాలా ఉమా మహేశ్వర శర్మ వంటి వ్యక్తుల వల్లనే సాధ్యమని స్పష్టం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వైద్యులు డాక్టర్ చుంచు చలమయ్య మాట్లాడుతూ ఒకప్పుడు వ్యవసాయంలో రైతులకు అండగా నిలిచిన గో వృషభ జాతి యాంత్రికీకరణం వల్ల నిరాదరణకు గురై కబేళాలకు తరలించబడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గోవృషభ జాతిని సంరక్షించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎంవి ఎస్ శాస్త్రి, ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు తదితరులు విశ్వకళాభారతి సంస్థతో తమకున్న అనుబంధాన్ని వివరించారు. దగ్గుపాటి వెంకట్రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె. ఆదిలక్ష్మి, ఉప గ్రంథ పాలకురాలు బి కోటేశ్వరి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లెళ్ళ వరప్రసాద్, కప్పగంతు జయరామయ్య, పింగళి పూర్ణ చంద్రరావు, పాలూరి శివ ప్రసాద్, నెమ్మాని సీతారామమూర్తి, చుండూరి శ్రీనివాసులు, ఆళ్ల సుబ్బారెడ్డి, కెఝాన్సీ తదితరులు పాల్గొని కవితా గానం చేశారు. అతిథులను కవులను విశ్వ కళా భారతి అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమా మహేశ్వర శర్మ ఘనంగా సత్కరించారు.

## రజకుల గర్జన సభను జయప్రదం చేయండి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ రజక వృత్తిదారులసంఘం ప్రకాశం జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం ఒంగోలు ఎల్బీజీ భవన్ నందు టంగుటూరు రాము అధ్యక్షతన జరిగింది. కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి రాయల మాలకొండయ్య పాల్గొని మాట్లాడుతూ రజకులలో నేటికీ 50 శాతం మంది రజక సామాజిక వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. డిసెంబర్ 2, 3, 4 తేదీల్లో మూడు రోజుల పాటు పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో జరుగుతున్న రజకుల చైతన్య తరగతులు, రజకుల గర్జన సభను జయప్రదం చేయాలని జిల్లా కమిటీ కరపత్రాలను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్రకమిటీ సభ్యులు కోటేశ్వరరావు, రమణమ్మ, జిల్లా కమిటీ ఉపాధ్యక్షులుడాక్టర్ కృష్ణయ్య, సహాయ కార్యదర్శి మంచికలపాటి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులుసిహెకొండయ్య, వై. యానాధరావు, పోలయ్య, యోగమ్మ, కాకర్ల వెంకటనారాయణ, కాకర్లనాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## 19వ ఒంగోలులో అన్నదానానికి ఉచిలి స్వాములు ఆర్థిక సహాయం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : హరిహర అయ్యప్ప నిత్య అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన ఒంగోలులో పీవీఆర్ మైదానంలో జరగనున్న స్వామి వారి పూజలు, భారీ అన్నదాన కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా స్వాములు నుండి విశేష స్పందన లభిస్తోంది. ఉచిలి అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, భవాని స్వాములు ట్రస్ట్ నిర్వహకులు ఆర్థిక చేయూతను అందించారు. అఖిల తంత్రి ప్రచార సభ రాష్ట్ర ఛైర్మన్ శబరిమల అయ్యప్పస్వామి ఆలయ మాజీ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ ఎస్‌ఈ శంకరన్ నంబూతిరి అధ్యక్షతన పూజా కార్యక్రమం జరగనుంది. ఉదయం 10 గంటలకు పూజా కార్యక్రమాలు, 11 గంటలకు మీటింగ్, సన్మాన కార్యక్రమం, మధ్యాహ్నం 1 గంటల నుండి 3 గంటల వరకు భారీ అన్నదాన కార్యక్రమాలు జరగనున్నాయి. అన్ని గ్రామాల వాళు కూడా సహకరించాలని ట్రస్ట్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.



## అటెండర్ అవతారమెత్తిన ఓ ప్రజా ప్రతినిధి

### - మరో వ్యక్తి పంచాయతీ క్లర్క్ -

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వివాదాస్పదంగా మారిన భట్టిప్రోలు గ్రామ పంచాయితీ సమావేశ ఎజెండాను తిరస్కరిస్తూ గురువారం జరగవలసిన పంచాయితీ సాధారణ సమావేశం "కోరం"లేక నిలిచిపోయింది. పంచాయతీ క్లర్కు,ఒక ప్రజా ప్రతినిధి కలసి మినిట్ బుక్కు చేతపట్టి గ్రామంలో పంచాయతీ వార్డు సభ్యుల సంతకాల సేకరణకు గురువారం రాత్రి నడుం బిగించినట్లు తెలియ వచ్చింది.ఇందులో ఒక వర్గం హాజరు పుస్తకంలో సంతకాలు చేసినట్లు, మరికొందరు సంతకాలు చేసేందుకు నిరాకరించినట్లు తెలిసింది.ఈ తతంగం మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలో ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసింది. స్టేషనరీ,పబ్లిక్ హెల్త్ సామానులకు సంబంధించి కాంట్రాక్టర్కు బిల్లులు చెల్లించవలసి ఉండగా, ఆ బిల్లులో అవకతవకలు చోటు చేసుకున్నట్లు,అందుకే మెజారిటీ సభ్యులు సంతకాలు చేయకపోవటానికి కారణమని తెలియ వచ్చింది.ఈ సమావేశం జరిగి బిల్లులు పాస్ అయితే,లక్షల్లో పంచాయతీ డబ్బు గోల్మాల్ జరిగే పరిస్థితి ఉందని పలువురు వార్డు సభ్యులు తెలియపరిచారు. మెజారిటీ వర్గం వార్డు సభ్యులు వారి,వారి సభ్యత్వాలకు రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు తెలియ వచ్చింది.

## న్యాయం గెలిచింది..



**మొదటి పేజీ తరువాయి** పట్టించుకున్న దాఖలాల్లేవు. వారి మరణానంతరం 2004లో వారి కుమారుడు కామని పోతురాజు ప్రస్తుతం హైకోర్టు న్యాయవాదిగా ఉన్న అతను వారి తల్లిదండ్రుల మాదిరి ఈ సమస్యపై 2005 నుంచి 2021 వరకు గ్రామ పెద్దలను, అధికారులను కలసి విన్నవించగా పరిస్థితిలో కొంత మార్పు వచ్చింది. 2005లో ఆనాటి సంతనూతలపాడు మండల ఎంపిడిఓ తాత్కాలికంగా సమస్య కొద్దిగా తీర్చారు. సంపూర్ణ న్యాయం కోసం ఆనాటి నుంచి 2021 వరకు అర్జీల ద్వారా అధికారులకు విన్నవించుకున్నా ఏ మాత్రం పట్టించుకోలేదు. అయినప్పటికి తన తల్లిదండ్రులకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుటకు, ముంగమూరు గ్రామం ప్రజల మంచి కోసం బాధితుడు శాంతియుతంగా ఎన్ని రాజీ ప్రయత్నాలు చేసినప్పటికీ ఆక్రమిత దారులు బాధితునికి కష్టనష్టములు మానసిక వ్యధను కలిగించారు. బాధితుడు సమస్యను 2021లో లోకాయుక్తలో ఫిర్యాదు చేయగా న్యాయస్థానం ఆదేశాల మేరకు అప్పటి వరకు కదలని అధికార యంత్రంగా కదిలి ఆక్రమణ నిర్మాణాన్ని తొలగించారు. ఎన్నో ఇబ్బందులు సృష్టించినా చివరకు సత్యం నిలిచినందుకు బాధితునికి ఉపశమనం కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు.

## 'వికసిత్ భారత్ సంకల్పయాత్ర' విజయవంతం చేయాలి



**మొదటి పేజీ తరువాయి** నియమించారన్నారు. ఆ ప్రకారం కృష్ణా, ప్రకాశం జిల్లాలకు తాను జిల్లా ప్రభారి అధికారిగా నియమించబడినట్లు చెప్పారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 17 సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సరిగా వినియోగించుకుంటున్నరో లేదో పరిశీలించి ఇంకా ఎవరైనా అర్హులై ఉండి లబ్ధి పొందకపోతే వారిని గుర్తించి సంక్షేమ పథకాలను అందజేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. అంతేకాకుండా ఆ సంక్షేమ పథకాల వివరాలను ప్రజలం దరికీ విస్తృతంగా తెలియజేసి వారిలో అవగాహన పెంపొందించేందుకు కృషి చేయవలసి ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ యాత్ర కార్యక్రమాన్ని జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు జిల్లా స్థాయిలో 40 మందితో, మండల స్థాయిలో ఐదుగురితో, పట్టణ స్థాయిలో ఐదుగురితో, గ్రామ స్థాయిలో 15 మందితో కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ఈ మొత్తం కార్యక్రమానికి జడ్.పి. సి.ఈ.ఓ.ను నోడల్ అధికారిగా, జడ్.పి. డి.ఈ.ఓ.ను లైజనింగ్ అధికారిగా, జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ అధికారిని ఈ యాత్రా కార్యక్రమాలకు కన్వీనర్‌గా నియమించామన్నారు. జడ్.పి. కార్యాలయంలో ఆరుగురు సభ్యులతో కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఇంఛార్జి అధికారికి కలెక్టర్ వివరించారు. జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు సజావుగా అమలు అయ్యేందుకు వీలుగా గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ ఎంతగానో తోడ్పడుతోందన్నారు. ఈ సమావేశంలో జడ్.పి. సి.ఈ.ఓ జాలిరెడ్డి, డిఆర్డిఏ పిడీ టి. రవికుమార్, .డి.ఎస్.ఓ. ఉదయ భాస్కర్, జిల్లా పశుసంవర్ధక అధికారి బేబీ రాణి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, బి.సి. సంక్షేమ అధికారి అంజల, డి.ఎం. హెచ్.ఓ. రాజ్యలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, ఎల్.డి.ఎం. అబ్దుల్ రహీం, జడ్.పి. డి.ఈ.ఓ. సుబ్బారావు, సచివాలయాల నోడల్ అధికారి ఉషారాణి, ఏ.ఎస్.పి. అశోక్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎం.పి.డి.ఓ.లు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:బాపట్ల పట్టణం శీలవారి పాలెం సేవా భారతి కార్యాలయంలో శుక్రవారం ముఖ్యఅతిథిగా రాష్ట్రీయ సేవా సమితి అధ్యక్షులు ఆర్.లక్ష్మీపతి చేతుల మీదుగా సోదరీ నివేదిత ఉచిత కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా లక్ష్మీపతి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కుట్టు శిక్షణ కేంద్రం సేవా భారతి కార్యాలయంలో నిర్వహిస్తున్నామని,అయితే కోవిడ్ తర్వాత మళ్లీ ఇప్పుడే పున:ప్రారంభించడం జరిగిందని గతంలో ఇక్కడ 400 మంది మహిళలు కుట్టు శిక్షణా కేంద్రంలో శిక్షణ పొంది అనేకమంది మహిళలు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు పొందారు, కొందరు ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ సేవా సమితి సభ్యులు రాజశేఖర్, లేళ్ల వెంకటప్పయ్య, జాస్తి కృష్ణారావు, రామ కోటేశ్వరరావు, మహిళలు పాల్గొన్నారు.

## కయాకింగ్ కానోయింగ్‌లో ద్వితీయ స్థానం



నగరం, మేజర్‌న్యూస్: విద్యార్థులు క్రీడల్లో మరింతగా రాణించాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందిస్తామని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బచ్చయ్యచౌదరి అన్నారు. శుక్రవారం కళాశాలలో మొదటి సంవత్సరం బీసీఏ విద్యార్థిని ఎస్. గాయత్రి కయాకింగ్ కానోయింగ్ (వాటర్ రైస్)లో అద్వితీయ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం సాధించినందున అభినందన సభ నిర్వహించారు. ఇటీవల గోవాలో నిర్వహించిన 37వ జాతీయ స్థాయి క్రీడల్లో కళాశాల విద్యార్థిని గాయత్రి పాల్గొంది. సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ కళాశాల విద్యార్థి గాయత్రి జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలవటం ఎంతో గర్వంగా వుందన్నారు. అనంతరం గాయత్రిని కళాశాల యాజమాన్యం, సిబ్బంది ఘనంగా సత్కరించి నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో కొసరాజు రమణమూర్తి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మాగంటి సుధాకరరావు, కార్యాలయ మేనేజరు అమరేష్‌రెడ్డి, వల్లభనేని విష్ణువర్ధనరావు, ఫిజికల్ డైరెక్టర్ వి. సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ



రేపల్లె, మేజర్‌న్యూస్: జగన్ ప్రభుత్వాన్ని సాగనంపే రోజులు దగ్గర పడ్డాయి మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపే రోజులు దగ్గర పడ్డాయని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి భారీ మెజార్టీ ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గోగినేని పట్టాభి రామారావు కోరారు. శుక్రవారం పట్టణంలోని 7వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్రబాబు రూపొందించిన మినీ మేనిఫెస్టోను కరపత్రాల ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గోగినేని మాట్లాడుతూ రాష్ట్ర పరిస్థితులను అధ్యయనం చేస్తున్న ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడు మాత్రమేనాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం. అంకాలు, పట్టణ ఎస్ టి సెల్ అధ్యక్షులుముద్దుల ఆంజనేయులు, నియోజకవర్గ ఎస్.టి.సెల్ అధ్యక్షులు కుంభ తిరుపతయ్య, 7 వార్డ్ అధ్యక్షులు సజ్జ రమేష్, నాయకులు నీలా పాములు, కనపర్తి ఏడుకొండలు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించబోతున్నాం

**మల్లాది రామకృష్ణ**



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: వచ్చే సంవత్సరం జరిగే సార్వత్రిక ఎన్నికలలో టిడిపి జనసేన ఐక్యంగా పనిచేసే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఇంటికి పంపబోతున్నామని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామ కృష్ణ అన్నారు. మండలంలోని గూడవల్లి గ్రామంలో శుక్రవారం భవిష్యత్ గ్యారెంటీ-బాబు షూరిటీ కార్యక్రమాన్ని రెండవ రోజు టిడిపి, జనసేన పార్టీ నాయకులు కలిసి చంద్రబాబు విడుదల చేసిన మినీ మేనిఫెస్టో పథకాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ, పథకాలు వివరాలను తెలియజేస్తూ ముందుకు సాగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అరాచక పాలన నుంచి ప్రజలను రక్షించటం కోసం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పోరాడుతున్న తెలుగుదేశం పార్టీతో జనసేన జతకట్టడాన్ని ప్రతి ఒక్కరు ఆహ్వానిస్తున్నారని ఆయన తెలిపారు. రేపల్లె జనసేన పార్టీ సమన్వయకర్త మత్తి భాస్కరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పరిపాలన సాగుతుంది ఈ పరిపాలనకు అంతం పలకాలని మా అధినేత పవన్ కళ్యాణ్ టిడిపి తో పొత్తు పెట్టుకున్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ కలిసి మరిన్ని కార్యక్రమాలతో ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు ఉప్పాల సాంబశివరావు, గూడవల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు గోగినేని సీతారామయ్య, వైస్ సర్పంచ్ పాగోలు కోటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఆలపాటి వెంకటసుబ్బ య్య, వీరంకి వెంకట శివ, మిద్దె కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ వీరంకి సాంబశి వరావు, బూత్ కన్వీనర్ సత్యనారా యణ, టిడిపి సీనియర్ నాయకులు ఎం ఆర్ కే మూర్తి, తాతా సీతయ్య, జనసేన పార్టీ నాయకులు పోలేరయ్య, ఉల్లంగుంట శ్రీను, దాసరి పవన్ కళ్యాణ్, పోతంశెట్టి వెంకీ, దాసరి చిన్న, సింగరాజు హనుమంతరావు, గులకారం రాజేష్, గోపి పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం జనసేన కూటమి గెలవాలి



రేపల్లె, మేజర్‌న్యూస్:జగన్ రెడ్డి అసమర్థత పరిపాలన వలన అభివృద్ధి కుంటుపడిందని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం జనసేన కూటమి గెలవాలని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాష్ట్రం శెట్టి మహేష్ అన్నారు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాలు మేరకు అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ 2 వ వార్డులో టీడీపీ, జనసేన నాయకులు బాబు ష్యూరిటీ-భవిష్యత్తు కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.పథకాలు గురించి వివరించి రిజిస్ట్రేషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు కూడా ఏ ఒక్కరు సంతోషంగా లేరని ప్రజల సంతోషంతో ఉండాలంటే టిడిపి జనసేన కూటమి అధికారంలోకి రావాలని దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. అభివృద్ధి అవసరం లేదు ప్రతిపక్షాల అనుకుదొక్కే విధానం వైసిపి పార్టీ ధ్యేయంగా పనిచేస్తుందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు దాసరి నాగరాజు, చేనేత విభాగం రాష్ట్ర నాయకులు జీవీ నాగేశ్వ రావు, యూనిట్,బూత్ ఇన్చార్జ్‌లు ఆలూరి సురేష్, మోటుపల్లి కిరణ్,మాజీ కౌన్సిలర్లు ఆలూరి డేనియల్,,టిడిపి నేతలు నీలా కోటేశ్వరరావు,దాసరి చిన్నోడు, జనసేన నాయ కులు దున్నా రాజశేఖర్,పరిశా పవన్ కుమార్ పాల్గొన్నారు.

## బీజేపీ అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్‌గా ఇంకొల్లు



నగరం, మేజర్ న్యూస్ : రేపల్లె అసెంబ్లీ నియోజక వర్గ బీజేపీ కన్వీనర్‌గా ఇంకొల్లు మాణి క్యారావు నియమి తుల య్యారు.గతంలో ఈయ న ఇదే పదవిలో, ఇదే నియోజక వర్గంలో కొంతకాలం పనిచేశారు. నియోజక వర్గ కన్వీనర్‌గా మాణిక్యారా వును తిరిగి నియమించటంపట్ల మండల బీజేపీ నాయకులు అంకెం శివనాగేశ్వం రావు, యల్లాప్రగడ సీతాపతి, బయ్యన వెంకటరావు, శివరామకోటేశ్వరరావు తదితరులు ఆయన్ని అభినందించారు.

## రజకుల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి



రేపల్లె, మేజర్‌న్యూస్: రజకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 26వ తేదీన నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా తలపెట్టిన భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని రజక సంఘం అధ్యక్షులు కొండపల్లి శివ నాగేశ్వరరావు కోరారు. శుక్రవారం స్థానిక కార్యాలయం వద్ద గోడ పత్రికను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జనాభా దామాషా పద్ధతి ప్రకారం తమ కులానికి శాసనసభ శాసనమండలి పార్లమెంటు లలో స్థానం కల్పించాలని ఆయన కోరారు. దశాబ్దాల నుంచి రజకులను ఎస్సీ కులంలో చేర్చాలని కోరుతున్న నేటి వరకు ఏ పార్టీ వారు కూడా మా గోడు పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నామినేటెడ్ పదవులలో కూడా తమకు సముచిత స్థానం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పెనుమూడి వెంకటేశ్వ రరావు, కొండవీటి నాగ ప్రసాద్, లాండ్రీ అసోసియేషన్ నాయకులు పాగోలు సాంబశివరావు, రజక సంఘం నాయకులు కామరాజు గడ్డ సుబ్బారావు, పోతార్లంక బోసు బాబు తదితరులు పాల్గొన్నారు. రేపల్లె,కూచినపూడి మార్కెట్ యార్డ్ కమిటీలలో వైట్ చైర్మన్ పదవి రెండు పాలక మండల సభ్యులలను ఎంపిక చేసినందుకు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావుకు తమ సంఘం తరఫునుంచి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నాయకులు తెలిపారు.

## బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్‌గా రాముడు



గిద్దలూరు, మేజర్న్యూ స్: గుమ్మ రాముడు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో గిద్దలూరు నియోజ వర్గ బిజెపి కో కన్వీనర్‌గా బాధ్యత నియమించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరికి, జోనల్ ఇంచార్జీ సన్నారెడ్డి దయాకర్ రెడ్డికి, ప్రకాశం జిల్లా ఇంచార్జ్ పి.రవిశంకర్‌కి, జిల్లా అధ్యక్షు లు పి.వి.శివారెడ్డికి, అసెంబ్లీ కన్వీనర్ మంచాల బ్రహ్మేశ్వర ప్రసాద్‌కి కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి జిల్లా పదాధికారులకు, మండల అధ్యక్షులకి బాధ్యతలు రావటానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ, పేరు పేరునా అభినందనలు తెలియజేశారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు క్రమశిక్షణతో పార్టీ ఆదేశాలకు అనుగుణంగా నా బాధ్యతను అందరి పార్టీ కార్యకర్తలు, నాయకుల సమన్వయంతో నా వంతు శక్తి వంతెన లేకుండా పని చేస్తానని మనసారా తెలియజేస్తూ మరొకసారి అందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేశారు.

## రోడ్డు భద్రత నిబంధనలు తప్పక పాటించాలి

**ప్రాంతీయ మోటార్ వాహనాల అధికారి పి.రవి కుమార్**



దర్శి, మేజర్‌న్యూస్: వాహన చోదకులు రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించినట్లు అయితే కొంతమేరా ప్రమాదాలు బారిన నుండి తప్పించుకోవచ్చునని దర్శి ప్రాంతీయ మోటార్ వాహనాల అధికారి పి.రవి కుమార్ కోరారు. దర్శి యం.వి.ఐ కార్యాలయంలో వాహన చోదకులకు ప్రమాదాలు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యం.వి.ఐ మాట్లాడుతూ డ్రైవింగ్ పట్ల సరైన అవగాహన లేకపోవటం, ట్రాఫిక్ నిబంధనలు తెలియకపోవటం వలన ప్రమాదాలు జరుగుచున్నాయని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపటం వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయానిన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. వారిని కోర్టు లో హాజరు పరిస్తే జరిమానాతోపాటు జైలు శిక్ష కూడా వేస్తున్నారని అన్నారు. ఆటోలో పరిమితి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, వాహనాలు కండిషన్‌లో ఉండే విధంగా చూసుకోవాలి కోరారు.

## ఆయుష్మాన్ భారత్ పథకం పేద ప్రజలకు వరం

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: దేశంలోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకం తీసుకొచ్చిందని మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షు డు,సుంకేసుల సర్పంచి గుడ్డెపోగు రమేష్ అన్నారు. మండలంలోని సుంకేసులగ్రామంలోని సచివాలయ ంలో ఆయుష్మాన్ భారత్ డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం కార్డులను లబ్ధిదారులకు సర్పంచి రమేష్ చేతుల మీదుగా సచివాలయ సిబ్బంది శుక్రవారం పంపిణీ చేశారు. సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ దేశంలోని ఏ ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులలో అయినా లబ్ధిదారులు ఉచితంగా నాణ్యమైన ఆరోగ్య సేవలు పొందవచ్చుని, ఈ పథకం ద్వారా ప్రతి ఏటా ఒక్కో కుటుంబానికి 5 లక్షల వరకు ఉచితంగా వైద్యం పొందవచ్చని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రోడ్డ పెద్దిరాజు మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ కార్డులు 3,842 కార్డులకుగాను 2,552 కార్డులు వచ్చాయని, గ్రామంలో ఇంకా ఎవరికైనా పథకంలో లేనివారు ఉంటే గుర్తించి మీ పరిధిలోని ప్రతి ప్రతి ఒక్కరికి ఆయుష్మాన్ భారత్ కార్డులు చేయించాలని వాలంటీర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి కె.బేబీ, సచివాలయ సిబ్బంది కె.శీను నాయక్, షేక్ అమీర్ బాషా, ఎస్.వెంకటేశ్వర్లురెడ్డి, టి.మౌనిక, బి.సుభానమ్మ, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో కాపులకు వెన్నుపోటు: ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని కాపు సోదరులకు అబద్ధపు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా వారిని వెన్నుపోటు పొడిచాడని, గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి వైసీపీ సర్కార్‌పై ధ్వజమెత్తారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా రాచర్ల మండలం, చినగానిపల్లె పంచాయతీ లోని అచ్చంపల్లె గ్రామంలో పర్యటించిన అశోక్ రెడ్డి ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు, మహిళలకు వివరించారు. నాడు తెలుగుదేశం హయాంలో కాపులకు 5శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, ఈ వైసీపీ పాలకులు కాపులకు కల్పించిన రిజర్వేషన్లను రద్దు చేసి నిరంకుశపాలన చేస్తుందని, వైసీపీ చేస్తున్న అరాచక పాలనను ప్రజలంతా తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, ప్రధాన కార్యదర్శి యాసం లక్ష్మిరెడ్డి, ఉపాధ్యక్షులు గోతం చక్రి యాదవ్, సూర రాఘవరెడ్డి, రమణారెడ్డి, తిరుపతిరెడ్డి, పెద్దిరాజు, మౌలాలి, కరిపిరెడ్డి శివారెడ్డి, కైపా రామిరెడ్డి, కంబాల రమణ, సూర ఆదినారాయణ రెడ్డి, యామ సంజయ్, మాధ రామకృష్ణ, నిబ్బరగండ్ల రామచంద్ర, ఎర్ర పిచ్చయ్య, బత్తిని రాజశేఖర్, బత్తినీ రామకృష్ణ, దేవరాజు, గుర్రం దానియేలు, జేమ్స్, అల్లావలి,తలపాటి దివాకర్, శిరిగిరి వేంకటపతి, పాపిశెట్టీ శ్రీను, బాకీ శివ, దప్పిలి కాశిరెడ్డి, తాహెర్ బాషా, కళ్యాణ్ రెడ్డి, ఎం.వి.సాయి, పవన్, యాకోబు, మల్లేష్, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావును కలిసిన ఎంపీపీ మూడమంచు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ శాసనసభ్యులు, వైసీపీ నాయకులు కదిరి బాబురావును మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు కలిసి తనకుమారుని వివాహ ఆహ్వానపత్రిక అందజేశారు. శుక్రవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని కదిరి బాబురావు నివాసంలో కలిసిన యంపిపి పెండ్లిపత్రిక అందజేసి ఈనెల 23వ తేదిన తనకుమారుని వివాహానికి తప్పనిసరిగా వచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించాలని తెలిపారు. ఈ సందర్భంగా కదిరి బాబురావును కలిసిన వారిలో మూడమంచు వెంకటేశ్వర్లు వెంట వైసీపీ మైనారిటీ సెల్ రాష్ట్రకార్యదర్శి షేక్ బుజ్జి (సర్పంచ్), ఇర్ల వీరాంజనేయులు, పలువురు ఉన్నారు.

## విద్యార్థులకు క్విజ్ పోటీలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: శాఖగ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథ పాలకుడు పివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కవి సమ్మేళనము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయులు పీ.కోటి మోహన్ కవి సమ్మేళనం నాకు ఉపాధ్యాయులు కోటి మోహన్రావు, శాస్త్రి, రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవుల గురించి విద్యార్థి, విద్యార్థులకు వారి ప్రతిభను గురించి వివరించడం జరిగినది తదుపరి గ్రంథాలయంలో విద్యార్థిని, విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడం కూడా జరిగినది. ఈ క్విజ్ పోటీలో తర్లుపాడు, చెన్నారెడ్డి పల్లె, మీర్జాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు, లూథరన్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు సుమారు 50 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలుగు భాషను మరచిపోవద్దు



టంగుటూరు, మేజర్‌న్యూస్: తెలుగు భాషను మరచిపోవద్దని రచయిత బీనుడి కృష్ణయ్య, నెమ్మాని సీతారామయ్య పేర్కొన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ నిర్వాహకులు గుమ్మడి వర్ధన్ రాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రచయితలు బీనీడి కృష్ణయ్య, నెమ్మని సీతారామయ్యలో పాల్గొని మాట్లాడుతూ మనకు మాతృభాష అయిన తెలుగు భాషను మరో వద్దని, తెలుగు భాష నేర్చుకుని మన భాషను దేశ విదేశాలలో గుర్తింపు తీసుకొచ్చేలాగా విద్యార్థిని విద్యార్థులు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ కలిగి ఇష్టంతో చదువు కొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని తెలిపారు. శాతవాహన హైస్కూల్ ఉపాధ్యాయులు డేవిడ్ మాట్లాడుతూ దిశా చట్టం గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా దిశాచట్టంపై విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య హైస్కూల్ అకడమిక్ డైరెక్టర్ వి.రాజసింహ, శ్రీ చైతన్య, శాతవాహన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగులచవితి వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: నాగులచవితి పర్వదినాన్ని శుక్రవారం మండలంలో సిఎస్ పురం సహా పలుగ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణంలోని శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో నాగేంద్రస్వామి విగ్రహాలకు దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ అభిషేక పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు ఉదయం నుండి దేవస్థానం ఆవరణలో నాగేంద్రస్వామి పుట్టకు విగ్రహాలకు పూజలుచేసి పుట్టలో పాలుపోసి కర్పూరహారతులు సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అదేవిధంగా మండలంలోని శిలంవారిపల్లె గ్రామంలోని నాగర్పమ్మ దేవస్థానంలో అమ్మవారికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలు నిర్వహించి మహానైవేద్యం సమర్పించి అనంతరం గ్రామంలోని అమ్మవారి పుట్టవద్ద పూజలుచేశారు. ఈ సందర్భంగా భక్తులకు దేవస్థానం నిర్వాహకులు తీర్థప్రసా దాలు అందజేశారు. నాగులచవితి సందర్భంగా మండలం లోని రెడ్డిగారికొత్తపల్లి సమీపంలోని నారకొండ వద్ద వెలసిన శ్రీనారకొండ ధ్యాన నారాయణస్వామి దేవస్థానం సమీపంలో నాగేంద్రస్వామి పుట్టవద్ద భక్తులు అధికసంఖ్యలో పాల్గొని పూజలుచేశారు. నాగులచవితి సందర్భంగా గ్రామాలలో భక్తులు సందడిగా ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

# రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుండి గట్టెక్కించేది చంద్రబాబే



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: నవ్యాంధ్రప్రదేశ్ ను అప్పుల ఊబిలో నెట్టిన వైసీపీ ప్రభుత్వ కబంధహస్తాల నుండి రాష్ట్రాన్ని కాపాడాలంటే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం చారిత్రక అవసరమని వేమూరు మండల తెలుగుదేశం,జనసేన పార్టీ అధ్యక్షులు దండే వెంకట సుబ్బారావు, ఊసా రాజేష్ లు అన్నారు.వేమూరు మండలం చావలి గ్రామంలో గోపిశెట్టి వారి వీధిలో120,121 బూత్ లలో ఇరు పార్టీల నాయకులు,బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమా న్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి,పార్టీ రూపొందించిన షూరిటీ బాండ్లను కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలతో పూరించి వారికి అందించారు. ప్రతి ఇంటి వద్ద ఓటర్ల పరిశీలనచేశారు.ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ విష్ణు మొలకల శ్రీనివా సరావు,లంకోజి మల్లేశ్వరరావు,గోపాళం వీరశేఖర్, భార్గవ్, గాజుల పార్థసారథి, తోట వెంకట సుబ్బా రావు,గోపాలం సుబ్బారావు,చొప్పర సాయి, గోపాలం శివ నాగేశ్వరరావు, నారిశెట్టి సాంబశివరావు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో కవి సమ్మేళనం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: శాఖ గ్రంథాలయం వెలిగండ్ల నందు శుక్రవారం నాడు 56వ జాతీయ గ్రంథాలయ వారో త్సవాల్లో భాగంగా నాలుగవ రోజు కవి సమ్మేళనం రచయిత సందేశాలు గురించి కస్తూరిబా గాంధీ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ సుశీలచే కవులు, రచయితల గురించి సందేశం ఇప్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు ఆళ్ల భాస్కరరావు, ఉపాధ్యాయులు, 32 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

## 20న బి.జె.పి సమావేశం

దర్శి, మేజర్‌న్యూస్: జిల్లా బి.జె.పి సమావేశం ఈ నెల 20వ తేది జరుగుతుందని దర్శి నియోజకవర్గం కన్వీనర్ యం. శ్రీనివాసులు తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశం ఒంగోలులోని విష్ణు ప్రియ ఫంక్షన్ హాల్‌లో జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, రాష్ట్ర నాయకులు, జాతీయ నాయకులు పాల్గొంటారని తెలిపారు. పార్టీ అను బంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

## గృహప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే స్వామి



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పాకల పంచాయతీ చెల్లెమ్మ గారి పట్టపాలెంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త వాయిల ఏడుకొండలు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో శుక్రవారం కొండెపి శాసనసభ్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గృహ ప్రవేశ అనంతరం నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రత వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలుగు దేశం పార్టీ రాష్ట్ర సెక్రెటరీ నియోజకవర్గ పరిశీలకులు అడక స్వాములు, మండల ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ చైతన్య, పట్టణ అధ్యక్షులు కోనపు రెడ్డి సుబ్బారావు, గాలి హరిబాబు, మించాల బ్రహ్మయ్య, జమ్ము శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలనాథస్వామి దేవస్థానంకు
## 6లక్షల రూపాయల విరాళం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలూరివారిపల్లె గ్రామానికి సమీపంలో అతిపురాతనమైన చరిత్ర కలిగిన శ్రీదేవిభూదేవి సమేత తిరుమలనాథస్వామి దేవస్థానం అభివృద్ధికి మండలంలోని చెన్నపునాయునిపల్లె గ్రామానికి చెంది నెల్లూరులో స్థిరపడిన కోటగురుబ్రహ్మం 5లక్షల రూపాయలు విరాళం దేవస్థానం ట్రస్టుఖా తాలో జమచేసినట్లు అదేవిధంగా మండలంలోని డిజిపేట గ్రామానికి చెందిన గోదాసు చినవేమయ్య లక్ష రూపాయల విరాళాన్ని జమ చేసినట్లు దేవస్థానం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు డాక్టర్ తులాబందుల చలమయ్యానాయుడు తెలిపారు.

## 'మా నమ్మకం - నువ్వే జగనన్న'లో కౌన్సిలర్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ శాసనసభ్యులు అన్న వెంకట రాంబాబు ఆదేశాలు మేరకు గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని అర్బన్ కాలనీ సచివాలయం పరిధిలో మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమంను 14వ వార్డు కౌన్సిలర్ నాసరి సుభాషిణి భర్త నాసరి శ్రీనివాసులు, కన్వీనర్ షేక్ అబ్దుల్ రెహ్మాన్, గృహ సారథులు, వాలంటీర్స్ అందరూ కలిసి ఇంటింటికి తిరిగి జగనన్న ప్రవేశ పెట్టిన పథకాల గురించి జగనన్న చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తున్నారు.

## నాగుల చవితి వేడుకలు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: నాగుల చవితి సందర్భంగా శుక్రవారం నాడు మండలంలోని అన్ని గ్రామాల మహిళలు ఆయా దగ్గర్లోని పుట్టలలో పాలు పోసి నాగుల చవితి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల దగ్గర ఉన్న పాములు పొట్టలో మొగులూ రులోని పాముల పుట్టలను కంకణం పాడు గ్రామంలో ఉన్న పాముల పుట్టల ను మహిళలు సందర్శించి పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని నాగులవరం గుడి పాటిపల్లి జాల్లపాలెం కొటాలపల్లి మర పుకుంట్ల గ్రామాల్లో మహిళలు నాగుల చవితి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.

## 21 నుండి మండల టిడిపి విస్తృత స్థాయి సమావేశాలు

దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశాలు ఈ నెల 21 నుండి 24వరకు జరుగు తాయాని కార్యాలయం మేనేజర్ కోటి తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని దర్శి, కురిచేడు, దొనకొండ, తాళ్లూరు, ముండ్లమూరు మండలాల టిడిపి సమా వేశాలు ఈ నెల 21 నుండి 24వరకు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎమెల్యే పాపారావు, నియోజకవర్గం పరిశీలికులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి పాల్గొంటారని తెలిపారు.

## పలు కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే గొట్టిపాటి

సంతమాగులూరు, మేజర్‌న్యూస్ : స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం మండలంలోని పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు



కామేపల్లి గ్రామానికి చెందిన కొల్లూరి ఆంజనేయులు ( లేటు) నాగలక్ష్మి కుమారుడు సురేష్ గోపి వివాహానికి హాజరై వారిని ఆశీర్వదించారు. సంతమాగులూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ మండల అభివృద్ధి అధికారి కూరపాటి సాంబశివరావు కుమార్తె శారద వివాహానికి హాజరై వారిని ఆశీర్వదించారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ త్వరగా పూర్తి చేయాలని శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి అధి కారులకు సూచించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సమావేశపు హాలులో శుక్రవారం అధికారులతో కరణం బలరాం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరణం బలరాం మాట్లాడుతూ సబ్ డివిజన్



పరిధిలో ఉన్న విద్యుత్ మరమ్మతులు, స్థంభాల ఏర్పాటు, లోవోల్టేజి సమస్య తదితర విద్యుత్ పనులపై అధికారులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అదే విధంగా జరుగుతున్న డ్రైనేజీ పనులు నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని, వివిధ ప్రదేశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె నేతాజి, విద్యుత్ ఈఈ థామస్ జాని, ఏడీఈలు టి శ్రీనివాసులు, ఎ శ్రీనివాసరావు, పంచాయితీ రాజ్ డీఈ శేషయ్య, మున్సిపల్ డీపీపి యేసయ్య, ఆర్‌డబ్ల్యూస్ డీఈ సతీష్‌చంద్ర, ఏఈలు రామ్‌కుమార్, కాలేషాబాబు, విద్యుత్ ఏఈలు బ్రహ్మం, భాస్కర్, శ్యాం సుందర్, మున్సిపల్ ఏఈలు కట్టా రవి, శైలజ తదితర అధికారుతో పాటు నాయకులు జంజనం శ్రీనివాసరావు, బొనిగల జైసన్‌బాబు, గవిని శ్రీనివాసరావు, గుంటూరు మాధవరావు, ఆసాది అంకాలరెడ్డి, బొద్దు సుబ్బారావు, సల్లూరి అనిల్, చీమకుర్తి బాలకృష్ణ, బోయిన కేశవులు, పల్లపోలు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే గొట్టిపాటి

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి, సంతమాగులూరు మండలాల్లో శుక్రవారం జరిగిన పలు వివాహ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గొట్టిపాటి



రవికుమార్ పాల్గొన్నారు. మండలంలోని నాగులపాడు గ్రామానికి చెందిన అద్దంకి శ్రీనివాసరావు లక్ష్మి దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా హాజరై నూతన వధువు లక్ష్మి ప్రియాంక కు ఆశీస్సులు అందజేశారు. సంతమాగులూరు మండలం కామేపల్లి గ్రామానికి చెందిన కొల్లూరి ఆంజనేయులు నాగలక్ష్మి దంపతుల కుమారుడు వివాహం సందర్భంగా హాజరై వరుడు సురేష్ గోపిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. సంతమాగులూరు గ్రామానికి చెందిన రిటైర్డ్



ఎంపీడీవో కూరపాటి సాంబశివరావు జగదీశ్వరి దంపతుల కుమార్తె వివాహ సందర్భంగా హాజరై వధువు శారద ని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే తో పాటు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# టిడిపి, జనసేన సమిష్టి కృషితో విజయం సాదిద్ధాం

టంగుటూరు, మేజర్‌న్యూస్: టిడిపి, జనసేన సమిష్టి కృషితో విజయం సాధిద్దామని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కొండపి నియోజకవర్గ టిడిపి పరిశీలకులు అడక స్వాములు పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయము నందు శుక్రవారం జరిగిన టిడిపి జనసేన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో టిడిపి జనసేన పార్టీలు కలిసి క్షేత్రస్థాయిలో పనిచేసే ఎన్నికలలో అఖండ విజయం సాధించి చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పార్టీల నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల టిడిపి అధ్యక్షులు కే.విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటినుండే ప్రతి కార్యకర్త ఎన్నికలకు సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, డి.బ్రహ్మానందం, కామని నాగ శ్రీను, సర్పంచ్ మద్దిరాల మమత, బొజ్జ శ్రీను, పమిడి నాగేశ్వరరావు, కారుమంచి అనిల్,



సవలం సుధాకర్, జనసేన మండల శాఖ అధ్యక్షులు కందుకూరి రాంబాబు, పలువురు టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంకమ్మ తల్లికి వైభవంగా అభిషేకం, పల్లకిసేవ

కందుకూరు,మేజర్‌న్యూస్: పట్టణంలోని అంకమ్మ తల్లి అమ్మవారికి శుక్రవారం శాస్త్రోక్తంగా పంచామృత అభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం అమ్మవారిని కన్నుల పండుగ అలంకరించారు. గాయత్రి విద్యాసంస్థల అధినేత రామకృష్ణ కుటుంబ సభ్యులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. సాయంత్రం అమ్మవారికి వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. శ్రీ నటరాజ నాట్యమండలి సరస్వతి నిలయం వారిచే పల్లకి సేవలో కోలాటం నిర్వహించారు. పల్లకి సేవ నేత్రపర్వంగా సాగింది.



చిన్నారుల కోలాటం భక్తులను ఆకట్టుకుంది. అమ్మవారి అలంకారం భక్తులను పారవస్యం చేసింది.మహిళా భక్తులు లలిత సహస్రనామ పారాయణం ఆలపించారు. వందల సంఖ్యలో అయ్యప్ప స్వాములు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలోఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన సేవలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్ : సహకార వ్యవస్థ ద్వారా రైతులు కు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు తన్నీరు శ్రీనివాసులు తెలిపారు. మారెళ్ల సొసైటీ లో 70వ అఖిల భారత సహకార వారోత్సవాలను



శుక్రవారం నిర్వహించారు. అనంతరం సహకార పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఒంగోలు డివిజన్ సహకార అధికారి కె. వెంకటేశ్వర రెడ్డి, దర్శి ఎస్. డి. ఎల్. సి. ఓ షేక్ జిలాని,అసిస్టెంట్ రిజిస్టర్ బి. సి. మాలకొండయ్య, బ్యాంకు సూపర్ వైజర్ సిద్దయ్య,సహకార సంఘం కార్యదర్శులు పాల్గొన్నారు.

## పలు సమస్యలపై జాయింట్ కలెక్టర్‌కు వినతి

కంభం, మేజర్‌న్యూస్: కంభంలోని ఉదయగిరి బృందావనం ఫంక్షన్





హాల్‌లో జరిగిన స్పందన కార్యక్రమంలో కంభంలోని 54 పోలింగ్ కేంద్రం మార్పు గురించి రేషన్ సరుకుల పంపిణీ గురించి. వీధి కుక్కల బెడద గురించి ఈ మూడు సమస్యలపై జెసికి వినతి పత్రాలు కంభం గ్రామపంచాయతీ ఏడవ వార్డు మెంబర్ టీడీపీ నాయకుడు అతార్ షేక్ హుస్సేన్ (దాదా) ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ ఒంగోలు పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కేతం శ్రీనివాసులు, 5వ వార్డు మెంబర్ షేక్ ఇబ్రహీం పాల్గొనడం జరిగింది.

## వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో కందులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి శ్రేణులు

పొదిలి ,మేజర్ న్యూస్ : మార్కాపురం మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో మార్కాపురం



లోని ఆయన నివాసంలో కలిసి టిడిపి శ్రేణులు కందులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డికి పూలమాలవేసి, శాలువాలు కప్పి ,బొకేలు అందించి



జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. 2024 ఎన్నికల్లో మరో మారు శాసనసభ్యులుగా గెలుపొందాలని కోరారు. కందులకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ శివాలయం పాలకమండలి సభ్యులు రోల్ల శీను, కుంచేపల్లి టిడిపి అధ్యక్షులు పేరం చిన్న గోవిందరెడ్డి, మేస్త్రి ఏసు, వెంకట కోటయ్య, పవన్, మత్తయ్య, దావీదు, సువర్ణ, నారాయణయ్య, మహేష్ తదితరులు ఉన్నారు.

## టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

కందుకూరు,మేజర్‌న్యూస్: టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన వృక్ష శాస్త్ర, జంతు శాస్త్ర విద్యార్థినీ విద్యార్థులు వెంకటాద్రిపాలెంలోని జిల్లెలమూడి వెంకటేశ్వర్లు కు చెందిన ఆర్గానిక్ ఫార్మింగ్ పంట పొలాలకు క్షేత్ర పర్యటనకు వెళ్లారు. ఐదు ఎకరాల్లో రసాయనాల వాడకం లేకుండా ఆర్గానిక్ పద్ధతిలో సాగు అవుతున్న 15 రకాల కూరగాయల పెంపకాన్ని



పరిశీలించారు. అనేక మెలకువల్ని వెంకటేశ్వర్లు ద్వారా తెలుసుకున్నారు. అదే క్షేత్రంలో ప్రారంభించబడిన తేనెటీగల పెంపకం గురించి కూడా విద్యార్థిని విద్యార్థులు వెంకటేశ్వర్లు ద్వారా ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ సాగు విధానం 365 రోజులు ఆదాయం ఇచ్చే విధంగా కొనసాగుతుందని ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. కళాశాలలో ఆర్గానిక్ ఫామింగ్ ను ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో గత రెండు సంవత్సరాలుగా విద్యార్థులచే ప్రాక్టీస్ చేయిస్తున్నామని కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకులు, డాక్టర్ ఎన్. తిరుపతి స్వామి, బాలు నాయక్ తెలిపారు. కార్యక్రమంలో జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఐ. అనూష, డి. ఇంద్రజ తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఏడాది సాగర్ నీటి విడుదల లేదు

## రబీలో పంటలు సాగు చేసే రైతులు గమనించాలి

## జిల్లా సాగు నీటి, వ్యవసాయ సలహా మండలిలో కలెక్టర్ దినేష్‌కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్: నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి రబీ సాగు కోసం ఈ ఏడాది నీటి విడుదలకు అవకాశం లేదని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. రబీలో పంటలు సాగు చేసే రైతులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన సూచించారు. జిల్లాసాగునీటి, వ్యవ సాయ సలహా మండలి సమావేశం శుక్రవారం మండలి చైర్మన్ ఆళ్ల రవీంద్రా రెడ్డి అధ్యక్షతన ప్రకాశం భవనంలో జరిగింది.

జిల్లాలో పంటల సాగు, అందుబాటులో ఉన్న నీటి వనరులపై ఈ సమావేశంలో చర్చించారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులలో ఉన్న నీటిని కేవలం త్రాగునీటి అవసరాలకే వినియోగించుకోవాలని, కృష్ణానది యాజమాన్య బోర్డు నిర్ణయం తీసుకున్నందున నాగార్జున సాగరాద్వారా ఈ ఏడాది రబీకి నీటిని విడుదల చేసే పరిస్థితి లేదని కలెక్టర్ చెప్పారు.మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులైన కంభం, మోపాడు రిజర్వాయర్ల ద్వారా నీరు విడుదలకు చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు. ప్రత్యామ్నాయ నీటివనరు లతో రైతులు పంటలు సాగుచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. స్థానిక పరిస్థితులపై ఆధారపడి రబీ సాగు చేస్తున్న వారికి అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. సి.సి.ఆర్.సి కార్డు దారులకు లక్ష్యం మేరకు పంట రుణాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. డ్రిప్పు, స్ప్రింక్లర్ల ద్వారా ప్రభావ వంతంగా సాగు జరుగుతున్న వివరాలను కూడా సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రబీ సీజన్లో స్థానికంగా మూడు ప్రధానమైన పంటల సాగులో నూతన విధానాలను అమలు చేసేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను వ్యవసాయ శాఖ ఏ.డి.లు, ఏ.ఓ.లు రూపొందించి వాటి పురోగతిని ప్రతినెలా తనకు నివేదించాల న్నారు. బహుళ పంటల సాగు విధానాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ఆళ్ల రవీంద్రారెడ్డి మాట్లాడుతూ రైతులు డిమాండ్ చేస్తున్న విత్తన రకాలను, ముఖ్యంగా కాగ్-2 రకం శనగల సరఫరాను పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన గొర్రెలు/మేకల ఆరోగ్య సంరక్షణ కార్డును కలెక్టర్, ఇతర అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్.ఈ. లక్ష్మారెడ్డి, ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్.ఈ. మర్ధన్ అలీ, జడ్.పి. డిప్యూటీ సి.ఈ.ఓ. సి. హనుమంతరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు, ఏ.పి.ఎం.ఐ.పి. పి.డి. పి.వి. రమణ, జిల్లా ఉద్యాన అధికారి గోపీ చంద్, ఆత్మ పి.డి. అన్నపూర్ణ, జిల్లా పశుసంవర్ధక అధికారి బేబీ రాణి, జిల్లా మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర రెడ్డి, ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ జిల్లా మేనేజరు సుభాషిణి, మార్క్ ఫెడ్ జిల్లా మేనేజరు హరికృష్ణ, ఏ.పి.సీడ్స్ జిల్లా మేనేజరు పి.సుమలత, ఎల్.డి.ఎం. అబ్దుల్ రహీం, జిల్లా సెరికల్చర్ అధి కారి పి. సుజయ్ కుమార్, వ్యవసాయ, మత్స్యశాఖ ఏ.డి.లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎంఎంఆర్ ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకం: ఉదయ్‌కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఎంఎంఆర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఎందరికో స్ఫూర్తిదాయకమని గుంటూరు విద్యుత్ శాఖ కన్‌స్ట్రక్షన్స్ డిఈఈ ఉదయ్ కుమార్ అన్నారు. ఫౌండేషన్‌కు నా వంతు సహాయ సహకారాలు వెల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. శుక్రవారం నగరంలోని ఫౌండేషన్ కార్యాలయంలో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులతో పాటు న్యూట్రీషన్ బాటిల్స్‌ను పంపిణీ చేశారు. అతిథిగా హాజరైన ఉదయ్ చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఎంఎంఆర్ ఫౌండేషన్ అధినేత మక్కెన థామస్ ఎంతో సేవా తత్వంతో సేవా కార్యక్రమాలు చేయడం ఎందరికో స్ఫూర్తిదాయకం అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలానే పేద ప్రజలకు ఉపయోగపడేలా సేవలు చేయాలని, తమ సహకారం వెల్లప్పుడు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఎంఆర్ ఫౌండేషన్ అధినేత మక్కెన థామస్ మాట్లాడుతూ ఫౌండేషన్ ఇంత విరివిగా సేవా కార్యక్రమాలు చేపట్టడానికి సహకరిస్తున్న ప్రతీ ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా మీ సహకారం ఇలా ఉండాలని, ఇంకా నలుగురికి ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నారా రామారావు దంపతులు, ఒంగోలు మున్సిపల్ ఉద్యోగి జ్యోతి బ్రహ్మం, వైఆర్‌జీ కేర్ జిల్లా కో ఆర్డినేటర్ జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టారాజ్యంగా ఉపాధి హామీ పథకం : వీరభద్రాచారి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం పేదలల కోసం ప్రతిష్టాత్మకంగా కోట్లాది రూపాయలతో ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం నేడు రాష్ట్ర ప్రభుత్వం అనవసరపు జోక్యం, ఇష్టారాజ్యం తీరుతో పథకం ఉద్దేశ్యం నీరు కారి పోవడమే కాక అవి నీతికి నిలయమై పోయిందని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వీర భద్రాచారి విమర్శించారు. స్థానిక సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుచిత నిర్ణయాలతో కేంద్రం పథకం నిర్వహణలో నిర్ణయించిన మార్గదర్శకాలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తూ పంచాయితీల ప్రమేయాన్ని తగ్గిస్తున్న తీరు దుర్మార్గమన్నారు. సచివాలయ వ్యవస్థ పేరుతో పంచాయితీల అధికారాలకు, భాద్యతలుకు గండి కొడుతున్న తీరులో భాగమే ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను సచివాలయం పరిధిలోకి తీసుకురావడం జరి గిందన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచులు రామసుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, మోజేస్, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు

## బిసీ బాలికల హాస్టలో దుప్పట్లు పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని ఒంగోలు గొడుగుపాలెం బిసి సంక్షేమ బాలికల హాస్టల్ విద్యార్థులకు చలి తీవ్రతదృష్ట్యా ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన దుప్పట్లను పంపిణీ జరిగింది. హాస్టల్ వార్డెన్ ధనలక్ష్మీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఒంగోలు నగర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు మాటే భాస్కర్‌ని ముఖ్య అతిథిగా హాజరైన ఆయన చేతుల మీదగా దుప్పట్లను విద్యార్థినీలకు అందజేశారు. ఈ మేరకు ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రకాశం జిల్లా బిసి సంక్షేమ సంఘం ఒంగోలు నగర కార్యవర్గం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి వంకేశ్వరం గోవింద్, నగర ప్రధానకార్యదర్శి పోతులూరి శివబ్రహ్మాచార్యులు, నగర సంయుక్త కార్యదర్శి మాచవరపు నాగాంజనేయులు, తదితర బిసి నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి సభ కరపత్రాన్ని ఆవిష్కరించిన బాలినేని



ఒంగోలు, మేజర్‌న్యూస్: దళిత సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు అధ్యక్షతన జరిగే, భారత రత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ 67వ, వర్ధంతి సభ కరపత్రాన్ని మాజీ మంత్రి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో నిర్వాహకులు దళిత సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు పట్రా బంగారం, గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గంటా సుబ్బారావు, వైఎస్సార్ సీపీ మహిళా నాయకురాలు చింత గుంట్లసువర్ణ, కంకణాల. ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# అరాచక ప్రభుత్వాన్ని గద్దెదించుదాం

## చంద్రన్న పాలనలోనే ప్రజలంతా సుభిక్షం

## వెలమవారిపాలెంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీలో ఎమ్మెల్యే గొట్టిపాటి

బల్లికురవ, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజలకు అండగా ఉండాల్సిన వైసిపి ప్రభుత్వం గుదిబండగా మారిందని అద్దంకి నియోజకవర్గం శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం శుక్రవారం బల్లికురవ మండలం వెలమవారిపాలెం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి తెలుగు దేశంపార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆయా కుటుంబాలకు చేకూరే పథకాల లబ్ధికు సంభందించిన గ్యారెంటీ కార్డును అందించారు. అదేవిధంగా సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుంటూ మిని మేనిఫెస్టో సూపర్ సిక్స్ భవిష్యత్తుకు-గ్యారెంటీలోని పథకాలు అయినటువంటి ఆడబిడ్డల్ని మహాశక్తిగా రూపొందిచేందుకు మహాశక్తి పథకం ద్వారా ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణసౌకర్యం, 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1500, ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం పథకం ద్వారా ఏడాదికి రూ.15వేలు, యువగళం ద్వారా యువతకు నెలకు రూ.3వేల నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాల భర్తీ, రైతులకు ఏడాదికి రూ.20 వేలు, బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం, కుళాయి ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు, పూర్ టు రిచ్‌తో పేదల్ని ధనికులుగా చేసేందుకు చంద్రబాబు తీసుకు వచ్చిన మినీ మేనిఫెస్టో గురించి ఎమ్మెల్యే



ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి మాట్లాడుతూ నాడు తెలుగుదేశంపార్టీ హాయంలో చంద్రబాబునాయుడు సహకారంతో జమ్మలమడక ఎస్సీ కాలనీలో అంతర్గత సిమెంట్ రోడ్లన్నీ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. అంతేకాక వెలమవారి పాలెం లిఫ్ట్‌ను పూర్తిచేయడం జరిగిందని, వెలమవారి పాలెం ప్రజలు రాకపోకలకు వీలుగా గుండ్లకమ్మపై వంతెనని పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ పాలనలో రాష్ట్రం మరో 20 ఏళ్లు వెనక్కి వెళ్ళే పరిస్థితి ఏర్పడింది. ప్రకృతి వైపరీత్యాల విషయంలోనే ఇలా ఉందేమో అనుకుంటే అసలు రైతులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన సహకారం, మద్దతు ఏ విషయంలోనూ రావటం లేదన్నారు. ఫలితంగా రైతు ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలో 3వ స్థానంలో ఉందని, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానంలో ఉందని ఎన్ సి ఆర్బి రిపోర్ట్ ఇచ్చింది. ఇప్పటికి 3 వేలకు పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అయినా సరే ఏర్పాటు చేస్తానన్న 4 వేల కోట్ల నిధి ఏర్పాటు చేయకపోవటంతో ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయిన వారికి ఎటువంటి సహాయం అందలేదు. రాష్ట్రంలో అభివృద్ధి లేదు,అప్పులు పెరిగాయి. ఫ్యాక్షన్ రాజకీయాలు నడుస్తున్నాయని తెలిపారు. వ్యవస్థలను అడ్డుపెట్టుకుని రాష్ట్రంలో పరిపాలన సాగిస్తున్న జగన్ రెడ్డి సైకో పాలన పోయి ప్రజా పరిపాలన రావాలంటే అందరూ కలిసికట్టుగా వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు చేరవేయాలని, తెలుగుదేశం పార్టీ గెలుపే రాష్ట్ర ప్రజలకు, యువత భవితకు నాంది పలకాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు, టిడిపి కార్యకర్తలు, గొట్టిపాటి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నరేంద్ర వర్మ గెలుపుతో మా భవిష్యత్తు గ్యారెంటీ అంటున్నా బాపట్ల ప్రజలు

బాపట్లటౌన్, మేజర్‌న్యూస్ బాపట్ల నియోజకవర్గములోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం మీ మాటే – నా బాట,భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా నేడు బాపట్ల పట్టణం లోని 5వ వార్డు నాయకులతో కలసి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధి విధానాలు వివరిస్తూ మహిళలకు ఇస్తు వారికీ చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురించి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు.



అనంతరం భవిష్యత్ కు గ్యారంటీ పత్రాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి భవిష్యత్తు గ్యారెం టీ సంక్షేమ పథకాలు గురుంచి వివరిం చిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ముందుగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించా రు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపే ప్రజల భవిష్యత్ కు నాంది పలుకుతుం దని అన్నారు. ఈ సందర్భంగా ఐదో వార్డు ప్రజలు నరేంద్ర వర్మ ను ఎంఎల్‌ఏ గా గెలిపించు కుంటామని అన్నివేళలా ప్రజలతో మమేకమై ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న ఏకైక నాయకుడు నరేంద్ర వర్మ అని వారి అభిప్రాయం తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గొలపల శ్రీనివాసరావు, తానికొండ దయా బాబు, ఫరీద్ మస్తాన్,నక్కల సీతారామయ్య, ముక్కామల సాంబశివరావు, మానం శ్రీనివాసరావు, తాత చిన్నబాబు,యలవల వెంకటేశ్వర్లు,భావన్నారాయణ, బొద్దు గోవిందు, సందు సాంబశివరావు,పల్లం జీవన్,చెన్నుపాటి కిషోర్,సరోజిని, హైమా వతి, రాణీ,మహా లక్ష్మి, నజ్మ, నవనీతం శ్రీవల్లి, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైకో జగన్‌ను తరిమి కొట్టాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: సైకో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని ప్రతి ఒక్క కార్యకర్త ఐక్యతతో పనిచేసి గద్దె దించాలని టిడిపి నాయకులు పరిటాల సురేష్ కోరారు. వైకాపా ప్రభుత్వం ఆవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మండలంలోని మక్కెన వారి పాలెం, పూరీమెట్ల, భీమవరం గ్రామాలలో సైకిల్ యాత్ర శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి అయినప్పటినుంచి ఆర్థిక పరిస్థితులు పూర్తిగా దెబ్బ తినదాని అన్నారు. యువత భవిష్యత్తును అంధకారంలో నెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వక్తృత్వ పోటీలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: శాఖ గ్రంథాలయం మార్కా పురం నందు శుక్రవారం రచయితల సందేశం కార్యక్ర మం నిర్వహించడం జరిగినది. తరువాత విద్యార్థినీ విద్యార్థులకు వక్తృత్వం పోటీలు నిర్వహించడం జరిగి నది. సీనియర్స్ విభాగంలో కవి, కథకుడు రచయిత అనే విషయంపై నిర్వహించడం జరిగినది. ఈ పోటీలో ప్రథమ బహుమతి జె.సోఫియ, రెండవ బహుమతి భార్గవి, మూడవ బహుమతి ఎం.అంకిత గెలుపొందడం జరిగినది. జూనియర్స్ విభాగంలో సెల్ఫోన్ అనే విష యంపై నిర్వహించడం జరిగినది. ఈ పోటీలో ప్రథమ బహుమతి డి.యశ్వంత్, రెండవ బహుమతి టి.కోటేశ్వరి, మూడవ బహుమతి ఎస్.రేవంత్ గెలుపొందడం జరిగినది. ఈ కార్యక్రమంకు న్యాయ నిర్ణేతలుగా సాధన డిగ్రీ కళాశాల లెక్చరర్ ఎం.శేషు కుమార్, కె.విజయలక్ష్మి నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యినీలు కె.శ్యామ్, మేరీ, ఎస్‌డి అమీనా పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంకు 56 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగినదని శాఖ గ్రంథాలయ పాలకులు జి.వి.శివారెడ్డి తెలిపారు.

## వైభవంగా పువ్వాడి రామకృష్ణ కుమార్తె ఓణీల వేడుక

**- ఓణీల వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర**



పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు స్వర్గీయ పువ్వాడి రాధాకృష్ణ కుమా రుడు పువ్వాడి రామకృష్ణ, రజనీల కుమార్తె యశ్విని ఓనీల వేడుకలు వైభవంగా జరిగింది. శుక్రవారం కర్నూలులోని కెవిఎస్‌ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన పువ్వాడి వారి ఓణీల వేడుకల కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని చిన్నారినికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఓణీల వేడుకల కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు రైతు ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు, టిడిపి మండల నాయకులు పువ్వాడి రామారావు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, టిడిపి ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, పువ్వాడి వెంకట చౌదరి, పొడుగులూరి కిరణ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు యిర్రి కోటిరెడ్డి, తెలుగు రైతు మండల అధ్యక్షులు మన్నం రమణయ్య, గోళ్ళ వీరబాబు, తదితరులు పాల్గొని అక్షింతలు వేసి చిన్నారి నిని ఆశీర్వదించారు.

## తెలుగు భాషను కాపాడుకుందాం: కవి కొండ్రెడ్డి

కనిగిరి, మేజర్‌న్యూస్: తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం ఆంధ్ర ప్రజల పైన ఉందని ప్రముఖ కవి, ఆంధ్రకే సరి విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు కొండ్రెడ్డి వెంకటేశ్వర రెడ్డి అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక గ్రంథాల యంలో శు క్రవారం కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన వెంకటేశ్వరెడ్డి మాట్లాడుతూ తెలుగు సాహిత్యాన్ని దశ దిశలు ఎంతో వ్యాపింప చేసిన మహాకవులు తెలుగు పండితులు పుట్టిన ఈ నేలపై తెలుగు భాష విశ్వవ్యాప్తమైందని ఇప్పటి తరానికి తెలుగు భాష మీద ఆసక్తి పెంచే విధంగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు. జెవివి గయాజ్ మాట్లాడుతూ తెలుగు ప్రాంత కవులు మంచి సేవలను అందిస్తున్నారని యువ కవులను ప్రోత్సహించా ల్సిన నైతిక బాధ్యత వీరిపైన ఉందని అన్నారు. అనంతరం కవి సమ్మేళనం ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమ ంలో



ప్రముఖ కవులు కొండ్రెడ్డి నాగిరెడ్డి, బృంగి సుబ్రహ్మ ణ్యం, రవి, అంబంటి పోలిరెడ్డి, ప్రసాద్ రెడ్డి, కెటిసి పాపారా యు డు, ఎమ్మెస్సార్ జూనియర్ కళాశాల విద్యార్థిని అంకాళే శ్వరి గోపాలకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం అంబాంటి పోలిరెడ్డి వ్రాసిన జ్ఞానం భక్తి మోక్షానికి మార్గం, కొండ్రెడ్డి వెంకటేశ్వర రెడ్డి రచించిన నాగేటి గోడు అనే పుస్తకాలను ఆవిష్కరించారు. గ్రంథ పాలకులు అహ్మద్ షరీఫ్ కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులందరినీ ఘనంగా సత్కరించారు.

## బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సి ఉందని ఎస్‌బి సిసి కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం కనిగిరి మండలం పాత పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా గ్రామ సచివాలయ బాల్య వివాహాల నిరోధక కమిటీ సహకారంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఎస్.బి. సి.సి సెల్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ అన్నమ్మ అధ్యక్షతన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో బాల బాలికలకు చట్టాలు, హక్కులు, విద్య, ఆరోగ్యం, ఆహార విషయాలపై అవగా హన కలిగించారు. ఈ సందర్భంగా ఎస్‌బి సిసి కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయుల కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని కోరారు. 18 సంవత్సరాల లోపు బాలికలు 21 సంవత్సరాల లోపు బాలురు పెళ్లి చేసుకోకూడదని బాల్య వివాహాలు వలన కలిగే అనర్థాలు,



బాల్యవివాహాల నిషేధ చట్టం, ఫోక్సో చట్టం గురించి వివరించారు. బాలలు అత్యవసర పరిస్థితుల్లో, జాతీయ స్థాయిలో పిల్లల రక్షణ కోసం 1098, 122, 100 ఉచిత ఫోన్ నంబర్లు 24 గంటలు పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నవమ్మ, ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు షబీర్, విఆర్ఓ సునీత, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి, ఎస్‌బిసిసి జిల్లా సభ్యులు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు పాల్గొన్నారు.

## నిరుపేదకు జగనన్న ఫౌండేషన్ ఆర్థిక సహాయం

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో జగనన్న ఫౌండేషన్ చైర్మన్ వారా వీర్రాజు ఆధ్వర్యం లో శుక్రవారం మల్లవరం గ్రామంలోని నిరుపేద వారైనా దాసరి అంజయ్య అను వ్యక్తి పొలం పనుల నిమిత్తం కరెంటు ఆన్ చేయగా షార్ట్ సర్క్యూట్ అయి శరీరమంతా చాలా భాగము కాలిపోయి బాధపడుతు న్నందున సదరు దాసరి అంజయ్యకు చికిత్స నిమిత్తం చైర్మన్ వారా వీర్రాజు, తన మనసు చాలా ఆవేదనకు గురై, పేదవారికి సహాయం



చేయాలని మంచి ఆలోచనతో, సదరు అంజయ్య కుటుంబాన్ని పరామర్శించి కొంత ఆర్థిక సహాయం చేశారు. జగనన్న ఫౌండేషన్ చైర్మన్ వారా వీర్రాజు మాట్లాడుతూ ఇలాంటి సంఘ టనలు ఇక ముందు జరగకూ డదని ఆవేదన చెందారు. ఒకవేళ విధి వశాస్తు అలాంటి సంఘటనలు సంతనూతల పాడు నియోజకవర్గం లో ఎక్కడైనా జరిగితే అలాంటి దాన్ని మా జగనన్న ఫౌండేషన్ దృష్టికి తీసుకు రావాలని వారా వీర్రాజు తెలిపారు.

## నాగమయ్య దేవస్థానంలో పూజలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల నాగమయ్య దేవస్థానం నందు నాగులచవితి సందర్భంగా శు క్రవారం పలువురు భక్తులు పూజలుచేశారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి పూలమాలలతో అలంకరణ చేసి అనంతరం పాలు పండ్లు సమర్పించి కర్పూరహారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనడంతో దేవస్థానం వద్ద సందడి నెలకొన్నది.



## బిజేపి నియోజకవర్గ కో కన్వీనర్‌గా శ్రీనివాస్



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజవర్గ బిజె పి కో కన్వీనర్‌గా కనిగిరి పట్టణానికి చెందిన టిప్పులూరి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భం గా బిజెపి కో కన్వీనర్ శ్రీనివాస్ మాట్లాడు తూ బిజెపి బలోపేతం కోసం నాయకు లు, కార్యకర్తలు సహకారంతో శక్తి వం చన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని చెప్పారు. తనను బిజెపి కో కన్వీనర్‌గా నియమించేందుకు సహకరి ంచిన ప్రకాశం జిల్లా ఇంచార్జ్ పి.రవిశం కర్, జిల్లా అధ్యక్షులు పి.వి.శి వారెడ్డి, బిజెపి కనిగిరి అసెంబ్లీ కన్వీనర్ కొండిశె ట్టి వెంకట రమణయ్య, బిజెపి జిల్లా ప దాధికారులకుకృత్ఞతలు తెలియజేశారు.

## పీహెచ్సీ వైద్యాధికారిగా డాక్టర్ ఎన్.చంద్రిక



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: చందోలు పీహెచ్సీ వైద్యాధికారిగా డాక్టర్ ఎన్.చంద్రిక శు క్రవారం ఉద్యోగ బాధ్య తలు చేపట్టారు.గతంలో ఈమె పిట్టలవానిపాలెం ప్రభుత్వ వైద్య శాలలో (ఎన్పీఎస్యు) గా పని చేస్తూ ప్రస్తుతం చందోలు పీహెచ్సీకి బదిలీ పై వచ్చారు.ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన వైద్యులు డాక్టర్ లీలా కాంత్ ఉన్నత చదువులు నిమిత్తం విజయవాడకు వెళ్లారు.ఈ సందర్భంగా నూతన బాధ్యత లు చేపట్టిన డాక్టర్ ఎన్.చంద్రికను వైద్య శాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

## బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం

నిజాంపట్నం, మేజర్ న్యూస్ : బంగా ళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా విశాఖపట్నం సముద్రతీరానికి ఆగ్నేయ దిశలో 400 కిలోమీటర్ల దూర ంలో అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని దీని ప్రభావంతో ఈనెల 18వ తేదీన తుఫాను తీరానికి తాకే అవకాశం ఉం దని నిజాంపట్నం హార్బర్ పోర్టు కన్జర్వేట ర్ మోకా రామారావు శుక్రవారం ఒక ప్రక టనలో తెలిపారు.నిజాంపట్నం హార్బర్ లో 2వ నెంబరు ప్రమాద సూచిక ను ఎగరవేసినట్లు ఆయన తెలిపారు. కావున మత్స్యకారులు ఎవరు సముద్రం లో వేటకు వెళ్ళరాదని, తీర ప్రాంత ప్రజ లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# జగనన్నకాలనీ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం కావాలి

అద్దంకి, మేజర్ న్యూస్: జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం కావాలని హౌసింగ్ ఈఈ దాశరధి శర్మ అన్నారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయం వద్ద శుక్రవారం ఉదయం సచివాలయ సిబ్బంది కాంట్రాక్టర్లతో సమావేశం జరిగింది. పురపాలక సంఘ కమిషనర్ శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఈఈ మాట్లాడుతూ కాలనీలలోని ఇంటి నిర్మాణాలు వేగవంతం కావాలన్నారు. కాంట్రాక్టర్లు నిర్మించే ఇళ్లకు నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఎక్కడైనా నాణ్యత లోపించినట్లు గుర్తిస్తే వారిపై తమ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిర్మాణాల సమయంలో లబ్ధిదారుల ఉండేలా చూసుకోవాలని లేనిపక్షంలో కాంట్రాక్టర్ క్యూరింగ్ బాధ్యతలు తీసుకోవాలన్నారు. అవసరమైన వారికి డ్వాక్రా సంఘాలు లేదా బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించడం జరుగుతుందన్నారు. గతంలో ఎవరైనా లబ్ధిదారులు ఇనుము, సుమెంటు తీసుకొని ఉన్నట్లయితే అటువంటివారు త్వరితగతిన నిర్మాణాలు ప్రారంభించాలని లేనిచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. త్వరిత గతిన నాణ్యత లోపించకుండా ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు. సమావేశంలో హౌసింగ్ ఏ ఈ కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.



# విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వరరావు అధ్యక్షతన విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్, శ్రీసాయి ఒలంపియాడ్, సెయింట్ పీటర్స్, లిటిల్ ఏంజల్స్, శాంతినికేతన్ పాఠశాలలకు చెందిన 218 మంది విద్యార్థినులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. 10మంది విద్యార్థులు గ్రంథాలయ సభ్యత్వం తీసుకున్నారు. విద్యార్థులను గ్రంథాలయానికి పంపిస్తున్న ఆయా పాఠశాలల యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. శనివారం జరిగే100 మీటర్ల పరుగు పోటీలు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతాయని గ్రంథపాలకుడు తెలిపారు.



# 19న భారత చైతన్య యువజన పార్టీ ప్రారంభోత్సవం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఈ నెల19వ తేదీ ఉదయం 9:45 గంటలకు గుంటూరు జిల్లా మంగ ళగిరి హైవే పక్కన భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర సమన్వయ సారధి మిరియం శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 76 ఏళ్ల నుండి వివిధ రాజకీయ పార్టీలు అధికారాన్ని అనుభవిస్తూ బహుజనులకు అన్యాయం జరిగిందనే ఉద్దేశంతో బోడి రామచంద్ర యాదవ్ కొత్త రాజకీయ పార్టీని స్థాపించి బహు జనులకు రాజ్యాధికారం అందించటమే తన ఏకైక లక్ష్యమని ముందుకు వచ్చిన గొప్ప వ్యక్తిని ఆయన కొనియాడారు. జనాభా దామాషా ప్రకారం రానున్న ఎన్నికల్లో భారత చైతన్య యువజన పార్టీ సీట్లు కేటాయిస్తుందని శ్రీనివాసులు తెలిపారు. రాష్ట్ర కార్యాలయం ప్రారంభోత్సవానికి ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.



# బాబా ఆలయంలో ఘనంగా నాగభూషణ రుద్రాభిషేకం

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ శిరిడి సాయిబాబా దేవస్థానంలో శుక్రవారం నాగుల చవితి పర్వదినం సందర్భంగా ఉదయం స్వామివారికి పూజలు అభిషేకములు నిర్వహించారు. శ్రీ నాగేంద్ర స్వామి వారికి నాగభూషణ రుద్రాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉభయ దాతలుగా ఆలయ అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, భాగ్యలక్ష్మి కుటుంబ సభ్యులు పాల్గొని పూజలు నిర్వహించారు. మహిళలు పుట్ట వద్ద పాలు పోసి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి, ట్రెజరర్, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, ఏసీ చెంచులు, విసి రామశాస్త్రి, మండ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# ధ్వజస్తంభం ఊరేగింపు

తాళ్లురు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామ పంచాయతీ సోమవరపాడు గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన గుంటి గంగమ్మ ఆలయ ప్రాంగణంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి పున: ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవరప్పాడు గ్రామం, తూర్పు గంగవరం గ్రామంలో వినాయక విగ్రహాలు, నవ గ్రహాలు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలు కొబ్బరి కాయలు కొట్టి స్వామీ వారిని దర్శించు కున్నారు. సోమవరప్పాడు గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ వారు పాల్గొన్నారు.





# శ్రీ చైతన్య విద్యార్థులకు నాసా కిట్లు పంపిణీ

మార్టూరు, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ చైతన్య స్కూల్ నందు శుక్రవారం 18 మంది విద్యార్థిని, విద్యార్థులకు నాసా కిట్లు పంపిణీ చేశారు. ఈ మేరకు అమెరికాలోనే ప్రతిష్టాత్మకమైన నాసా సంస్థ వారు నిర్వహించే నాసా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ కొరకు విద్యార్థుల చేత ప్రాజెక్ట్ తయారు చేస్తున్నట్లుగా ప్రిన్సిపాల్ కె.సంపత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన షేక్ అబ్దుల్ రజాక్, టి.ఆదినారాయణ పాల్గొని విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యం వారిని, ఉపాధ్యాయులను అభినందించి విద్యార్థులకు శుభాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎం.అంజయ్య, ఆర్ఐ జి.అప్పాజీ, కోఆర్డినేటర్ కె.శ్రీనివాసరావు, డీన్ వై.సీతయ్య, ఏవో శేషగిరిరావు, ఇన్చార్జులు గీత, సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మార్కాపురం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం నియోజవర్గ సమావేశం ఎమ్మార్పీఎస్ సమావేశం ఆర్ అండ్ బి అతిథి గృహంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మార్కాపురం నియోజవర్గ ఇంచార్జ్ దరివేముల రమేష్ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు రావినూతల కోటి మాదిగ హాజరైనారు. ఈ సందర్భంగా కోటి మాదిగ మాట్లాడుతూ వర్గీకరణ కోసం 30 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటంలో హక్కుల సాధనలో అనేకమంది మాదిగలు, మాదిగ యువకులు అసువులు బాశారని కానీ నేటికీ కూడా వర్గీకరణ చట్ట బద్ధత కల్పించలేదనీ మాదిగలు అభివృద్ధికి దూరమయ్యారని తెలియజేశారు. అనంతరం రావినూతల కోటి మాదిగ మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్‌గా దరివేముల రమేష్ మాదిగ, మార్కాపురం టౌన్ అధ్యక్షులు దరివేముల విజయ్ మాదిగ, ఉపాధ్యక్షులు జవ్వాజి విజయ్ మాదిగ, అధికార ప్రతినిధి కొప్పోలు ఇసాక్ మాదిగ, ప్రధాన కార్యదర్శి చేబ్రోలు జోషి మాదిగ, కోశాధికారి దరివేముల మణి మాదిగ, కమిటీ సభ్యులను నియమించారు.

# మిరపసాగులో రైతులకు శిక్షణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి మండలంలోని చంద్రపాడు గ్రామంలో మిరప సాగుచేసే రైతులకు శిక్షణ కార్యక్ర ఎమాన్ని ఉద్యానశాఖ అధికారి డి.సంధ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మిరప సాగు చేసే రైతులు మూడు వంతులు పెరగటం జరిగిందన్నారు. మిరప సాగులో రైతులకు శిక్షణనిస్తూ కొత్తగా మిరప సాగు చేస్తున్న రైతులకు తామర పురుగు, తెల్లదోమ మరియు నల్లిని తోటలలో ఎలా గుర్తించాలో మరియు వీటి లక్షణాలను వివరించారు. అలాగే మిరప తోటలను పరిశీలించి తెల్లదోమ ఉధృతి ఎక్కువగా ఉందని తెలిపారు. వైరస్ ఎక్కువగా సోకిన మొక్కలను తీసి వేసి కాల్చేయాలని, పొలంలో అక్కడక్కడ ఎకరానికి 40 చొప్పున పసుపు మరియు నీలం రంగు అట్టలను ఊరు మొత్తం ఉమ్మడిగా పెట్టుకోవాలని సూచించారు. తెల్లదోమ నివారణకు ఎకరానికి 5 శాతం వేప గింజల కషాయం లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ లేదా స్పైరోమెసిఫిన్ (ఒబెరాన్) 1.మి.లీ లేదా డైపెందురాన్ 1.25 గ్రా లేదా థైమోమిథాక్సమ్ 0.3 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వాకా అంజిరెడ్డి, వ్యవసాయ సహాయ సంచాలకులు పి.నరేంద్రవర్మ మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి మాల ధారణ అత్యంత పుణ్యఫలం

మార్టూరు, మేజర్‌న్యూస్: పవిత్ర కార్తీక మాసంలో అయ్యప్ప స్వామి మాల ధారణ వలన అత్యంత పుణ్యఫలం సిద్ధిస్తుందని అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర కార్యదర్శి శంకరాచారి అన్నారు. అఖిలభారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ 3 సంవత్సరాలు పూర్తయి నాలుగవ వార్షికోత్సవం,శుక్రవారం నుండి మండల పూజ ప్రారంభాన్ని పురస్కరించుకొని ఏబి ఏపి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారులు మండలంలోని పలు గ్రామాల్లో ఏబీఏపీ జెండా విష్కరణ చేశారు. రాజుపాలెం గ్రామంలోని అయ్యప్ప స్వామి పీఠంలో అయ్యప్ప భక్తులు ఏబీఏపీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి శంకరాచారి మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో యువత దైవత్వాన్ని మరచి పలు వ్యసనాలకులోనై ఆరోగ్యాన్ని చెడగొట్టుకుంటున్నారని అయ్యప్ప మాలధారణ వలన స్వామి భక్తితో పాటు మాల నియమాల వలన ఆరోగ్య సంరక్షణ జరుగుతుందని ఏబీపీపీ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం డిసెంబర్ 15 నుండి ఎరుమేలితో పాటు మరో నాలుగు ప్రాంతాల్లో అన్నదానం నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం అయ్యప్ప మహా సంఘమం విశాఖలో నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఏబీఏపీ జెండావిష్కరణతో పాటు విశాఖ అయ్యప్ప మహా సంఘమం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏబీఏపీ ప్రతినిధులు నల్లపనేని రామారావు, ఎం.అంకయ్య, జాష్టి ఉమామహేశ్వరరావు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



# అధికారపార్టీ ఎమ్మెల్యేగా 2024 జన్మదినోత్సవ వేడుకలు

## పార్టీ శ్రేణుల అకాంక్ష

## ఘనంగా కందుల జన్మదినోత్సవ వేడుకలు

## శుభాకాంక్షలు చెప్పిన టిడిపి శ్రేణులు



పొదిలి,మేజర్‌న్యూస్ : మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్, ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసే పోరాట యోధులు కందుల నారాయణరెడ్డి 2024వ సంవత్సరం జన్మదినోత్సవ వేడుకలు అధికార పార్టీ ఎమ్మెల్యేగా జరుపుకోవాలని పార్టీ శ్రేణులు అకాంక్షించారు. ఈమేరకు కందుల పుట్టిన రోజ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్నదానం చేశారు. కేక్ కట్ చేశారు. పొదిలి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మార్కాపురం తరలివెళ్ళిన నాయకులు కందుల నారాయణరెడ్డికి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అష్ట ఐశ్వర్యాలతో,



ఆయువు ఆరోగ్యాలతో అధికార పార్టీ ప్రజా ప్రతినిధిగా ప్రజల సేవలో మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని కోరారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర రైతు సంఘం నాయకులు అవులూరి యల్లమంద, జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా మైనారిటీ నాయకులు షేక్.రసూల్, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ప్రదాన కార్యదర్శి పప్పు గౌస్, మాజీ శివాలయం చైర్మన్ శామంతపూడి నాగేశ్వరరావు, మాజీ జడ్‌పిటీసీ కాటూరి పెద్దబాబు, పట్టణ అద్యక్షులు ముల్లా ఖుద్దూస్, మండల అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి, యూత్ నాయకులు పోపూరి నరేష్‌బాబు, కొండాయపాలెం సర్పంచ్ సన్నెబోయిన సుబ్బారావు, టిడిపి లీగల్ సెల్ న్యాయవాదులు రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎం.బాష, జిల్లా కార్యదర్శి షేక్.షబ్బీర్, మాజీ సర్పంచ్ స్వర్ణగీత, ప్రముఖ న్యాయవాది స్వర్ణ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటీసీ షేక్.ఇమాంషా, టిడిపి ప్రదాన కార్యదర్శి కాటూరి శ్రీను, మండల యువ నాయకులు షేక్ యాసిన్, కొండలు, ముని శ్రీను, ముల్లా జిలానీ, అన్నవరం సర్పంచ్ పులి వెంకటేశ్వర్రెడ్డి, కట్ట బ్రహ్మారెడ్డి, షేక్. కాలేషా, ఖల్ నాయక్, తలమల్ల శ్రీను, వై.వెంకటరావు, తదితరులు పాల్గొని కందుల నారాయణరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# కందులకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సుదర్శన్



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డికి ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు సుదర్శన్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మీ జీవిత కాలమంతయు మీరు చేయు పనులన్నింటిలోను సఫలం జరుగులాగున దేవుడు మీకు తోడుండాలని కోరుకుంటూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో నిత్యం మిమ్ములను పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# కందులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన సుఖదేవ్



కొనకనమిట్ల,మేజర్‌న్యూస్ : సంపూర్ణ ఆయురారోగ్యాలతో, ప్రజా సేవలో మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని గొట్లగట్టు సర్పంచ్ పెరిక సుఖదేవ్(బూన్) కందుల నారాయణరెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మార్కాపురంలో నారాయణరెడ్డిని కలిసి బొకె అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీని అధికారంలోకి తెచ్చేందకు, మిమ్మలను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు సైనికులలా పనిచేస్తామని సుఖదేవ్ చెప్పారు. ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేసే నీ పంధా కందులకు మేలు చేస్తుందని చెప్పారు.

# దేశ ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూపు

## - పాత్రికేయుల సమావేశంలో ఏఐసీసీ సెక్రటరీ డాక్టర్ సిరివెళ్ల ప్రసాద్




మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, కేంద్రంలో ప్రధాని మోడీ అనుసరిస్తున్న అస్తవ్యస్త విధానాల ఫలితంగా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయిందని దీంతో అన్ని వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అఖిలభారత కాంగ్రెస్ కమిటీ జాతీయ కార్యదర్శి డాక్టర్ సిరివెళ్ళ ప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ప్రెస్ క్లబ్ లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సయ్యద్ జావిద్ అన్వర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా మోడీ హయాంలో రాజ్యాంగానికి వ్యతిరేకంగా పాలన కొనసాగుతుందని ఇలాంటి సంఘటనలు దేశానికి ఏ మాత్రం మంచిది కాదని ఆయన హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కూడబెట్టిన దేశ సంపద లైన బిఎస్ఎన్ఎల్, రైల్వే, పౌర విమానయ శాఖ, పోస్టల్, హిందుస్థాన్ పెట్రోల్ కెమికల్ కార్పొరేషన్‌లతో పాటు ప్రధాన నౌకశ్రయాలు తదితర లక్షల కోట్ల రూపాయల విలువైన జాతి సంపదను బిజెపి ప్రభుత్వం కారు చౌకగా ఆదానీతో పాటు బహుళ జాతి సంస్థలకు కారు చౌకగా విక్రయిస్తుందని తీవ్రంగా విమర్శించారు. ఏపిలో బిజెపి అంటే బాబు జగన్ పవన్ కళ్యాణ్ లాగా మారిపోయిందని ఎద్దేవ చేశారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పశ్చిమ ప్రకాశం ఎడారి ప్రాంతంగా మారుతున్నప్పటికీ పాలకవర్గం ఏమాత్రం పట్టించుకోవడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు.పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి అయిన పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఇప్పటికైనా ముంపు గ్రామాల బాధితులకు నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దళితుల సంక్షేమమే తమ సంక్షేమం పదే పదే ప్రకటించే జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో దళితులకు ఉన్న 23 సంక్షేమ పథకాలను రద్దుచేసి దళితులకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు. అనంతరం సిరివెళ్ల ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదా సుధాకర్ రెడ్డి, జిల్లా జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ నాయకులు గాలి వెంకట్రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి.కొండారెడ్డి, పార్టీ నాయకులు సుబ్బారెడ్డి, మల్లికార్జునరావు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఆటోలు ఎక్కడపడితే అక్కడాపొద్దు

## - ట్రైనింగ్ డీఎస్పీ పి దివ్యశ్రీ

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండినందున ఆటోలో ఎక్కడపడితే అక్కడ ఆపవద్దని ట్రైనింగ్ డీఎస్పీ పి దవ్యశ్రీ డ్రైవర్లకు సూచించారు. స్థానిక గడియార స్థంభం కూడలి వద్ద శుక్రవారం ఆటో డ్రైవర్లకు డీఎస్పీ దివ్యశ్రీ ట్రాఫిక్ సమస్య నివారణపై అవగాహన కార్యక్రమాన్ని సీఐ శేషగిరిరావు



ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ దివ్యశ్రీ మాట్లాడుతూ ప్రాధాన్యతా క్రమంలో ఆటోలను నిలుపుకుంటూ ప్రయాణికులను ఎక్కించుకోవాలని సూచించారు. ఏకరూప దుస్తులు తప్పకుండా వేసుకోవాలని, గంజాయి, మద్యం సేవించవద్దని, డ్రైవింగ్ లైసెన్సు తప్పకుండా ఉండాలని, రాత్రుళ్ళు ఆటోలు నడిపే వారు పోలీస్ కార్డులు తమ వెంట ఉంచుకోవాలని సూచించారు. నిబంధనలను అతిక్రమించినవారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై గిరి, ఎస్సైలు తదితర పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# నిరసన దీక్షను విజయవంతం చేద్దాం

చీరాల, మేజర్ న్యూస్: కృష్ణానదీ జలాల పంపిణీపై గెజిట్ విడుదలను నిరసిస్తూ చేపడు తున్న నిరసన దీక్షను మనమందరం కలిసి విజయవంతం చేద్దామని ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో శుక్రవారం ఇందుకు సంబంధించిన గోడపత్రికలను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భం గా బత్తుల శామ్యూల్, మేడా వెంకటరావులు



మాట్లాడుతూ విజయవాడలో ఈ నెల 20వ తేది దీక్షను ప్రారంభించి 21వ తేది వరకు కొనసాగించనున్నట్లు తెలిపారు. వర్షా భావ పరిస్థితుల వన రైతులలు, వ్యవసాయ కూలీలు వేసిన పంటలు దెబ్బతిని జీవనోపాధిని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రయోజనాల పరిరక్షణ కోసం సీపీఐ చేస్తున్న ఉద్యమానికి ప్రజలందరూ తమ మద్దతును తెలిపాలని కోరారు. కాష్ట్రాల మధ్య వివరాలు కల్పించడానికి తప్ప ఎప్పుడో ముగిసిన కృష్ణానదీ జలాల పంపిణీపై మరల గెజిట్ నోటిఫికేషన్‌ను ఇవ్వడాన్ని రద్దు చేయాలని, వలస వెళ్ళే రైతులల, కూలీల సంక్షేమం కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన దీక్ష చేపడుతున్నామన్నారు. సీపీఐ చేస్తున్న దీక్షకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలిపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో అచ్యుతుని బాబురావు, సిహెచ్ ప్రకాష్‌బాబు, డి వెంకటేశ్వరరెడ్డి, కిరణ్, పేతురు తదితర ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# సరస్వతీ దేవి విగ్రహావిష్కరణ



పొదిలి,మేజర్‌న్యూస్ : మండలంలోని ఓబులక్కపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో సర్పంచ్ ఆవుల వెంకట సుబ్బారెడ్డి దంపతులు సరస్వతీ దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆవుల వెంకట సుబ్బారెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ లక్ష్మి, ఎంఈఓలు ఎం.శ్రీనివాసరెడ్డి, పేరం నాగలక్ష్మి, పాఠశాల ప్రదానోపాధ్యాయులు వీరంరెడ్డి సుదర్శనరెడ్డి, బాలవెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, గ్రామస్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైభవంగా నాగుల చవితి వేడుక

పర్చూరు, మేజర్‌న్యూస్: నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు పుట్టకు ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక నాగులపాలెం గ్రామ పొలిమేరలో వేంచేసి ఉన్న శ్రీవారి పుట్ట వద్ద శుక్రవారం భక్తులు పుట్టలో పాలు పోసి, ప్రత్యేక పూజా కార్య క్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పుట్ట చుట్టూరు దీపాలు వెలిగించి, ప్రసాదాలు సమర్పించి, తమ కొర్కెలు నేరవేర్చాలంటూ భక్తితో వేడుకున్నారు. స్వయంభూగా



వెలసిన నాగేంద్రస్వామి పుట్ట వద్ద 48వ నాగుల చవితి మహోత్సవాన్ని భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించగా, నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్లకుండా చూశారు.

# కెనరా బ్యాంక్ ఫౌండర్ జ్ఞాపకార్థం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: ప్రతి సంవత్సరం విద్యార్థులకు కెనరా బ్యాంక్ ఫౌండర్ జ్ఞాపకార్థం ఉపకార వేతనాలు అందజేయడం జరుగుతుందని ఆ బ్యాంకు మేనేజర్ ఉమా రాఘవేంద్రరావు గుర్తు చేశారు. స్థానిక కస్తూరిభా గాంధీ మున్సిపల్ హైస్కూల్లో శుక్రవారం కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో ప్రతిభ కల్గిన



విద్యార్థినీలకు ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంకు మేనేజర్ ఉమా రాఘవేంద్రరావు మాట్లాడుతూ ఖాతాదారులందరికీ అందుబాటులో ఉండే విధంగా కెనరా బ్యాంకు సేవలు అందజేస్తున్నామని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఉపకార వేతనాలు పొందిన మాదాసు రేవతి, కొప్పోలు సరివర్ష, రేపల్లె సయోమిక్ క్లార, గద్దం అనూష, పిడతల ప్రణవి అనే విద్యార్థును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉదయ సాయి లక్ష్మీ, కృష్ణమోహనరావు, బ్యాంకు సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పోపూరి నరేష్ ఆధ్వర్యంలో కందులకు జన్మదిన శుభాకాంక్షలు

పొదిలి, మేజర్‌న్యూస్ : మార్కాపురం మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం మండల తెలుగు యువత అధ్యక్షులు పూపూరి నరేష్ బాబు ఆధ్వర్యంలో





మార్కాపురం లోని ఆయన నివాసంలో కలిసి టిడిపి శ్రేణులు కందుల నారాయణ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డికి పూల మాలవేసి, శాలువాలు కప్పి ,బొకేలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. 2024 ఎన్నికల్లో టిడిపి అధికారం రావడం తథ్యమని కందుల నారాయణరెడ్డి శాసనసభ్యులుగా గెలుపొందడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. కందులకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాటూరి వారి పాలెం టిడిపి బూత్ కన్వీనర్ ఉప్పల బాబు, చాగంటి రాజశేఖర్, దొంతులూరి వెంకట్రావు, ఆంజనేయులు, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, గొల్లపూడి వీరనారాయణ గొల్లపూడి వీరనారాయణ, రాయపాటి అశోక్, పి శ్రీను తదితరులు ఉన్నారు.

# మండల ఇంచార్జ్ ఎంపిడిఓగా నేతాజి బాధ్యతలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న రూతమ్మ ఆరోగ్య రీత్యా మెడికల్ లీవ్‌లో ఉండుట



వలన ఉన్నతాధికారుల ఆదేశాల మీద కే.నేతాజీ శుక్రవారం ఇంచార్జ్ ఎంపిడిఓగా భాద్యతలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిబ్బంది వారికి అభినందనలు తెలిపారు. మీడియాతో నేతాజీ మాట్లాడుతూ నేను గతంలో ఇక్కడ విధులు నిర్వహించడం జరిగిందని తెలుపుతూ మండల అభివృద్ధికి నావంతు కృషి చేయుటకు అందరిని కలుపుకొనిపోతానని హామీ ఇచ్చారు.

# నేడు సింగరకొండ ఇండోర్ స్టేడియం నందు షటిల్ టోర్నమెంట్

అద్దంకి, మేజర్ న్యూస్: సింగరకొండ వద్ద గల ఇండోర్ స్టేడియం నందు చదలవాడ మోహన్ రావు శ్రీధర కుమారి గార్ల మెమోరియల్ షటిల్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీ శనివారం జరుగుతుందని డాక్టర్ చదలవాడ ఫణీంద్రబాబు తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా మరియు చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ కు చెందిన టీమ్ లు సాయంత్రం ఐదు గంటల లోపు తమ టీం లను నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. మొదటి బహుమతిగా పదివేల రూపాయలను చదలవాడ మోహనరావు శ్రీధర్ కుమారి ల జ్ఞాపకార్థం డాక్టర్ చదలవాడ ఫణీంద్ర బాబు, ద్వితీయ బహుమతి 7000 రూపాయలను రంగిశెట్టి పిచ్చయ్య మస్తానమ్మల జ్ఞాపకార్థం రంగిశెట్టి సాంబశివరావు (లహరి), తృతీయ బహుమతి 5 వేల రూపాయలను చక్కా రామ సీతమ్మ జ్ఞాపకార్థం చెక్కా సుబ్బారావు చతుర్ధ బహుమతి 4000 రూపాయలను మోతుకూరి%షa% పోతురాజు జ్ఞాపకార్థం మోతుకూరి సుభాష్ లు అందిస్తున్నారు. ఎంట్రీ ఫీజు 300 రూపాయలు చెల్లించి నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. క్రీడాకారులకు భోజన వసతి కల్పించినట్లు తెలిపారు. పూర్తి వివరాలకు ఎస్.కె మదీనా 9989949910, దండే రాము 9550744774, ప్రసన్న 9948151808 నంబర్లను సంప్రదించవలసిందిగా కోరారు.

# నాగులవరంలో బాబు షూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ శాసనసభ్యులు డా.ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని నాగులవరంలో 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకి గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా 20ఇల్లు తిరిగి రాబోయే రోజులులో టీడీపీ పార్టీని ఆదరించి మీరు అందరూ ఓట్లు వేస్తే ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు చేసే పథకాలు గురించి వివరంగా చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, కస్టర్ ఇంచార్జ్ ఎన్నా రమణారెడ్డి, బూతు ఇంచార్జ్లు, నాయకులు కేసర్ రమణారెడ్డి, తుమ్మ



వెంకటరత్నం, ముక్కు శ్రీనివాసుల్ రెడ్డి, గోన వెంకటయ్య, మదర్, గోన దేవా, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# టిఆర్ఆర్ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా వృత్తివిద్యాశాఖాధికారి

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా వృత్తి విద్యాధికారి మధు బాబు తనిఖీ చేశారు. కళాశాలను సందర్శించిన తర్వాత విద్యార్థులతో మాట్లాడుతూ చదువే మీ ఆయుధం కావాలని విద్యార్థి జీవితము తల్లిదండ్రుల కలలకు అనుకూలంగా ఉండాలని నిరంతర ప్రక్రియలో చదువు మీద దృష్టి పెట్టి మంచి భవిష్యత్తుకు



రావాలని కలలు కనటం కాదు వాటిని సాకారం చేసుకోవడానికి ప్రయత్నం చేయాలని ఇటీవల కాలంలో బాలుర కంటే బాలికల ఉత్తీర్ణత శాతం ఎక్కువగా ఉంటుందని అందువలన బాలురు బాగా చదివి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని ఇంటిదగ్గర సమయాన్ని వృధా చేయకుండా చదువుపై శ్రద్ధ వహించాలని మీలో ఉన్న శక్తి సామర్థ్యాలు నైపుణ్యాలు మెరుగుపరచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కదిరి నాగేశ్వరరావు,అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు

# బదిలీపై వెళుతున్న ఎస్సై కోటయ్యకు ఘన సన్మానం

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ బదిలీ పై వెళుతున్న ఎస్సై జి.కోటయ్యను యర్రగొండపాలెం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షేక్ బాజి ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఘనంగా



సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సైకు శాలువ కప్పి పూలమాల వేసి సన్మానం చేశారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు షేక్ మాబువలి, మాజీ అధ్యక్షులు పఠాన్ రసూల్ ఖాన్, రామవత్ శంకర్ నాయక్, షేక్ నాసర్ వలి, గర్నెపూడి కోటేష్, తప్పెట్ల కోటేశ్వరరావు, ఎమ్.ఆంజనేయులు, కంచి బాలు, శ్రీనివాసరావు, ఆలేటి అనిల్, షేక్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వేణుగోపాల స్వామి విగ్రహప్రతిష్ఠ

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని రామన్న పేట పంచాయతీ పరిధిలోని పాలేటి నగర్ యానాది సంఘంలో శుక్రవారం ఉదయం వేణుగోపాల స్వామి నూతన విగ్రహం ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా గ్రామ సేనాధిపతులు, దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగింది. రామన్న పేట గ్రామం 2వ ముఠా సేనాధిపతి బులసల రామ



లింగేశ్వరావు రామలక్ష్మి దంపతులు విగ్రహం ప్రతిష్టలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గతంలో ఉన్న మందిరం శిథిలావస్థలో ఉండుటచే దాతలు సహాయంతో కొత్తగా మందిరం నిర్మాణం చేసి, నూతన విగ్రహం స్థాపనలో చేయడం జరిగింది. అనంతరం అర్చకులు శేషు స్వామి వారి విగ్రహమునకు అనేక రకాలుగా అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం జడ్పీటీసీ బండ్ల తిరుమలా దేవి, బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం పెద్దలు కుర్మా రాహుల్జీ, యారాసు అరుణబాబు, బూసం శ్రీనివాస్, చింత రాము, బండ్ల బాబు, యానాది సంఘం పెద్దలు చెంచయ్య, వెంకటమ్మ, కృష్ణా, వెంకటేశ్వర్లు, అనేకమంది గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# వావిలేటిపాడు అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు గోరుముద్ద

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వావిలేట పాడు గ్రామంలో అంగన్వాడి కేంద్రంను సెక్టార్ సూపర్వైజర్ భారతి సాధారణ తనిఖీలో భాగంగా సందర్శించారు. ఈ కేంద్రంలో ఏడుగురు పిల్లలు



ఉన్నారు పౌష్టికాహార రికార్డులను రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. మధ్యాహ్నం పిల్లలకు గోరుముద్ద కార్యక్రమం భాగంగా పిల్లలకు భోజనం తినిపించే కార్యక్రమం సెక్టార్ సూపర్వైజర్ భారతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

# గ్రంథాలయంలో కవి సమ్మేళనం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని జరుగుమల్లి గ్రంథాలయ వారోత్సవాల్లో నాలుగో రోజున కవి సమ్మేళన రచయితల సందేశాలు



పద్యాలు, పాటలు గురించి ఈ వారోత్సవాల్లో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు గ్రంథాలయ పాలకురాలు ఏ.లక్ష్మి నరసమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాఠకులు, చీరాల బాలయ్య, కె.శ్రీనివాసరావు వివరించినట్లు జరిగిందన్నారు. గ్రంధాలయంలో ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం మూడు గంటల నుంచి 6 గంటల వరకు నిర్వహిస్తారని కేటాయించిన సమయాల్లో ప్రతి విద్యార్థులు వచ్చి ఈ గ్రంథాలయంలో ఉన్న పత్రికలు పుస్తకాలు చదువుకొని వెళ్లవచ్చని లక్ష్మీ నరసమ్మ తెలిపారు.

# స్వామిమాలదారులకు అన్నదానం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలోని అయ్యప్పస్వామి, శివస్వామి, గోవిందస్వామి, ఆంజనేయస్వామి మాలధారణ స్వాములకు శుక్రవారం సి.ఎస్.పురం పట్టణానికి చెందిన ప్రముఖులు బోయినమహేంద్ర దంపతులు కుమార్తె నామకరణ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాలధారణస్వాములు బోయిన మహేంద్ర దంపతులను కుటుంబ సభ్యులను ఆశీర్వదించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వాములు పాల్గొన్నారు.

# పుస్తకం విజ్ఞాన భాండాగారం

దర్శి, మేజర్‌న్యూస్: పుస్తక పఠనం విజ్ఞాన భాండాగారం అని గ్రంధ పాలకురాలు విజయ కుమారి అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ



వారోత్సవాలను నిర్వహించారు. అందులో భాగముగా కవి సమ్మేళనం నిర్వహించారు. జిల్లా పరిషత్ హైస్కూల్ నందు విద్యార్థిని, విద్యార్థులకు పరుగు పందెం, లెమన్ స్పూన్, వక్తృత్వం, పాటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 52మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నాగులచవితి పూజల్లో బాలినేని శచిదేవి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరం కేశవస్వామిపేటలో వేంచేసియున్న శ్రీ గంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి వారి దేవస్థానంలో నాగులచవితి సందర్భంగా శుక్రవారం ఉదయం మాజీ మంత్రి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి బాలినేని శచిదేవి శ్రీ పంచముఖ నాగేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి డి.రజనికుమారి, ఆలయ కమిటీ చైర్మన్ ఈదుపల్లి గురునాధరావు ధర్మకర్తల మండలి సభ్యులు కుర్రా ప్రసాద్ బాబు అర్చకస్వాములు శంకరమంచి రామకృష్ణ, శంకరమంచి ప్రసాద శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది సమస్యలకు సత్వర పరిష్కారం

– పోలీస్ గ్రీవెన్స్ డేలో ఎస్పీ మలిక గర్గ్ –




ఒంగోలు, మేజర్‌న్యూస్: పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తామని జిల్లా ఎస్పీ మలిక గర్గ్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్-డేను నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ మరియు విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది వారి సస్పెండ్ నుండి రిలీవ్, బదిలీ, ఇతర సమస్యలు గురించి ఎస్పీకి విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను సవివరంగా అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలకు సానుకూలంగా స్పందించి, వాటికి తగిన పరిష్కారం చూపుతానని సిబ్బందికి భరోసా ఇచ్చారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశించారు. కార్యక్రమంలో డిఎస్‌బి డిఎస్పీ బి. మరియదాసు, డిపిఓ ఏవో యం. సులోచన, ఆర్ఐ శ్రీహరిరెడ్డి, స్పందన ఎస్సై శ్రీనివాసరావు, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

# డిసెంబర్ 15 నుండి జిల్లాలో 'ఆడుదాం ఆంధ్ర' పోటీలు





ఒంగోలు, మేజర్‌న్యూస్: 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమ నిర్వహణలో జిల్లాకు వచ్చిన క్రీడా పరికరాలను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పరిశీలించారు. స్థానిక మినీ స్టేడియంలో కమిటీ సభ్యులతో కలిసి సందర్శించిన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ మన రాష్ట్రప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమం క్రింద పంపిన క్రీడా పరికరాలు ఏంతో నాణ్యత కలిగి క్రీడాకారులకు బాగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం క్రింద జిల్లాలోని అన్ని సచివాలయాలలో క్రికెట్, కబడ్డీ, ఖోఖో, బ్యాటింటన్, వాలీబాల్ అంశాలలో డిసెంబర్ 15, 2023 నుండి పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలు 5స్థాయిల్లో

### జిల్లాకు వచ్చిన క్రీడా పరికరాలను పరిశీలించిన కలెక్టర్ దినేష్‌కుమార్

సచివాలయం, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలలో పోటీలను నిర్వహించి జనవరి 26, 2024న రాష్ట్ర స్థాయిలో ముగింపు ఉత్సవం జరుగునని తెలిపారు. 15 సంవత్సరాలు నిండిన వారు అర్హులు. ఈ పోటీలలో సచివాలయం వాలంటరీలు, సచివాలయ సిబ్బంది ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనుటకు అనర్హులని, ఆసక్తి గల క్రీడాకారులు వారు నివసించు ప్రాంతంలోని సచివాలయం 20.11.2023 నుండి తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ పోటీలను నిర్వహించడానికి గాను జిల్లాలోని అన్నీ సచివాలయ పరిధిలోయున్న వాలంటర్ల ను, సచివాలయ సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయుల సేవలను ఉపయోగించుకోవడం జరుగునని అదేవిధంగా అన్నీ స్థాయిలలో అనగా సచివాలయ, మండల, నియోజకవర్గ మరియు జిల్లాస్థాయిలలో సంబంధిత పంచాయతీ సెక్రెటరీలు, మండలస్థాయి అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులతో ఆయా స్థాయిలలో నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేశారు.

అదే విధంగా సచివాలయ, మండల, జిల్లా స్థాయిలలో కమాండ్ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటుచేసి పోటీలు సక్రమంగా నిర్వహించుటకు పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఉన్నారు.

## పుస్తక పఠనంపై శ్రద్ధ వహించాలి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: పుస్తక పఠనంపై విద్యార్థులు శ్రద్ధ చూపాలని నాగమల్లేశ్వరరావు తెలిపారు. కొత్తపట్నం నందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 17 వ తేదీ శుక్రవారం కవి సమ్మేళనం సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు సిహెచ్ కోటేశ్వరరావు, తెలుగు పండిట్ ఏ. నాగమల్లేశ్వరరావు, ఎంపియుపీ స్కూల్ చైర్‌పర్సన్ ఎస్‌కె మస్తాన్ వలి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ గుండ్లకమ్మ మీద ఒక కవితను వివరించారు. గ్రంథాలయల ఉపయోగాలు గురించి విద్యార్థులకు చెప్పారు. నాగమల్లేశ్వర్రావు మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖుల గురించి వారు చేసిన కృషి వల్లే ఈ రోజు మనం గ్రంథాలయాలను వినిగించుకోగలుతున్నాము అని అన్నారు. అలాగే ప్రతిరోజు పుస్తక పఠనం అలవర్చుకోవాలి అని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులచే పద్యాలు కవితలు చెప్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు సి.హెచ్. అజయ్ బాబు ఉపాధ్యాయులు పి.శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.

## దళితలను మోసం చేసిన పార్టీ వైసిపీ :వేగేశన నరేంద్రవర్మ



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం మీ మాటే - నా బాట,భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పిట్టలవాని పాలెం మండలం, మండేవారి పాలెం గ్రామంలో నాయకుల తో కలసి వెళ్లి డా.బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ విధి విధానాలు వివరిస్తూ మహిళలకు ఇస్తు వారికీ చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురించి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. అనంతరం భవిష్యత్‌కు గ్యారంటీ పత్రాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలు గురించి వివరించిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు ఎంతో ఉపయోగపడే 28 పథకాలను జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత రద్దు చేశారు. టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో దళితులు ఇళ్ళు నిర్మించుకుం టామంటే రూ.2లక్షలు ఇచ్చారన్నారు. టీడీపీ హయాంలో దళితులకు కరెంటు ఫ్రీ ఉండేది.వైసిపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నిసార్లు కరెంటు చార్జీలు పెంచారో ప్రజలందరికి తెలుసు తెలుగుదేశం పార్టీ విధి విధానాలు నచ్చి మండేవారిపాలెంకు చెందిన వైసిపీ పార్టీ నాయకులు సుమారు 30మంది వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో పిట్టలవానిపాలెం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



నాగుల చవితి పండుగ సందర్భంగా శుక్రవారం ఒంగోలు నగరంలోని రంగారాయుడు చెరువు వద్ద పుట్ట చెట్టుకు పాలుపోసి నాగదేవునికి ప్రత్యేక పూజలు చేసిన మహిళా భక్తులు.

– ఒంగోలు, మేజర్‌న్యూస్

## మరోసారి బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్‌గా యోగయ్య యాదవ్

### రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి ప్రత్యేక కృతజ్ఞతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: మరోసారి భారతీయ జనతా పార్టీ ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్‌గా యోగయ్య యాదవ్ నియమితులైయ్యారు. పార్టీ సిద్ధాంతాలకు లోబడి, రాష్ట్ర అధిష్టానం ఆదేశాలను తూఛా తప్పకుండా ఒంగోలు నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తున్న యోగయ్య యాదవ్‌కు మళ్లీ అవకాశం కల్పించడంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా యోగయ్యయాదవ్ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. సాధారణ ఎన్నికల్లో బిజెపి జెండా రెప రెపలాడేలా శక్తి వంచన లేకుండా శ్రమిస్తామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా యోగయ్యకు పార్టీ శ్రేణులతో పాటు బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు.

